నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 7-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:171 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

రెండే ఉంటాయి
ధన దౌర్జన్యాల గళం
కాకుల గోల.

వెనుక బాటు
తరతరాల పదం
అజ్ఞాన వాదం

శ్రమ సౌందర్యం
కూడుగూడుకు దుఃఖం
కళ్లకు ఇంపు.

గాలికి వరాలు
దళనాయక స్వరాలు
మూగ చెవుడు.

ధిక్కార స్వరం
ప్రభుత్వాలకు జ్వరం
కటకటాలు

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

పొద్దు లేదు మాపు లేదు
ఎపుడు తిట్టుకుంటారో !
అలా అనలేదని ఎపుడు
ఒట్టు పెట్టుకుంటారో !

పార్టీతో పార్టిలెపుడు
పొత్తు పెట్టుకుంటాయో !
పార్టీతో పార్టి లెపుడు
మట్టు పెట్టుకుంటాయో !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి- గవర్నర్..

హైదరాబాద్, మార్చి 6: మహిళా దినోత్సవం అనేది ఒక్క రోజు కాదని, ప్రతిరోజు మహిళలని గౌరవించాలన్నారు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని బిట్స్ పిలాని కళాశాలలో జరిగిన వీ ఫర్ యూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను గవర్నర్ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్, బాలీవుడ్ నటి, మోటివేషనల్ స్పీకర్ తానాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ సోషలిస్ట్, ఫిట్‌నెస్ అండ్ కాన్షియస్ లివింగ్ ఇన్‌ఫ్లుయెన్సర్ శిల్పా రెడ్డి పాల్గొన్నారు.

బెంగాలీ మహిళలకు అవమానం జరిగింది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మార్చి 6:పశ్చిమ బెంగాల్‌లోని నార్త్ 24 పార్‌గనాస్‌లో ఉన్న బరాసత్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. టీఎంసీ ప్రభుత్వ హయాంలో.. ఈ నేల మహిళలు వేధింపులకు గురైనట్లు ఆయన ఆరోపించారు. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘటన సిగ్గుచేటు అని, స్థానిక టీఎంసీ సర్కారు మీ బాధలను పట్టించుకోవడం లేదన్నారు. సందేశ్‌ఖాలీలో అకృత్యాలకు పాల్పడిన వ్యక్తిని టీఎంసీ రక్షిస్తోందని విమర్శించారు.

ఈ కేసులో హైకోర్టు, సుప్రీంకోర్టు నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు పడ్డాయన్నారు. టీఎంసీ నేతలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. టీఎంసీకి తమ నేతల పట్ల పూర్తి విశ్వాసం ఉందని, కానీ బెంగాల్ మహిళల పట్ల లేదని ఆయన అన్నారు. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘటన యావత్ రాష్ట్రాన్ని కుదిపేయనున్నట్లు ఆయన చెప్పారు.

మరో వైపు మోదీ సభ కోసం సందేశ్‌ఖాలీ మహిళలతో వెళ్తున్న బస్సులను స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. సెక్యూర్టీ ప్రోటోకాల్ వల్ల వాహనాలను నిలిపివేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. బిశ్వ బంగ్లా గేటు వద్ద తొలుత బస్సులను ఆపేశారని, ఆ తర్వాత ఎయిర్‌పోర్టు గేట్ 1 వద్ద ఆపారని ఆ రాష్ట్ర బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రధాని మోదీ ర్యాలీకి వెళ్లకుండా తమను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు.

రేవంత్ తో కోనేరు భేటి..పార్టీలో చేరికకు లైన్ క్లియర్ .

హైదరాబాద్, మార్చి 6:లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పోటి చేయబోతున్నాయని కేసీఆర్, ఆర్ఎస్పీ ఉమ్మడి ప్రకటన చేసిన మరుసటి రోజే ఉమ్మడి ఆదిలాబాద్ బీఆర్ఎస్‌లో ఆర్ ఎస్పీ చిచ్చు రగిలింది. గత ఎన్నికల్లో సిర్పూర్‌లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేశారు. దీంతో ఓట్లు చీలడం వల్లే తమ నేత ఓడిపోయారని కోనప్ప అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో తాను కేసీఆర్‌కు ఎంతో గౌరవించినా బీఎస్పీతో పొత్తు విషయంలో తనతో ఓ మాటైనా చెప్పకుండా నిర్ణయం తీసుకోవడంపై కోనప్ప మండిపడ్డారు. కేసీఆర్ తీరును నిందిస్తూ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు.

తప్పనిసరిగా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం..

హైదరాబాద్, మార్చి 6:తప్పని సరిగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద లబ్ధిదారులకు జీరో బిల్లులను మంత్రి అందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ మల్చూర్, డీఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



అమరావతి, మార్చి 6:మహిళలకు స్వేచ్ఛ. స్వతంత్రంతో పాటు రాజకీయ అవకాశాలు కల్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ వెంకయ్యనాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దిన్సోత్సవం సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల సాధికారత అవసరమని అన్నారు.

రాబోయే రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణించవలసిన అవసరముందని పేర్కొన్నారు. మహిళా సాధికారత సాధ్యం కావాలంటే సాంఘిక, ఆర్థిక, అధికార పంపిణీ జరగాలని ఆకాంక్షించారు. వారసత్వం అంటే పెద్దల ఆస్తిని పంచుకోవడం కాదని, పెద్దల జవసత్వాలను ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పనిచేయడం నిజమైన వారసత్వమని వెల్లడించారు.

ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఇంటిలోని సభ్యులందరూ చదువుకుంటారు. అదే పురుషుడు ఒక్కడే చదువుకుంటాడని ' వివరించారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని సూచించారు.

బుధవారం త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో శ్రీమతి కొమ్మ జ్యోసుల లలిత శ్రీమతి సూరంపూడి శ్రీమణి, శ్రీమతి తాళ్ళపల్లి శోభారాణిలకు మహిళా పురస్కారాలు ప్రదానం చేస్తున్న తెలంగాణ తొలి శాసన సభ పూర్వ సభాపతి సిరికొండ మధు సూదనాచారి, కళా వి.యస్. జనార్ధనమూర్తి

చురక

పార్లమెంటు ఎన్నికల్లో
ప్రతీ పార్టీ ఓట్ల యాత్ర
ప్రచారాల్లో వెదజల్లే
ప్రలోభాల మత్తు మాత్ర.
అట్టహాస హామీలతో
అభివృద్ధి కనువిందు
సోయితప్పి ఆదరిస్తే
శోకమే ఇక మున్ముందు

-వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం- నేటికి అందం

క్రాంతిని జూపుట కొరకై
కాంతల క్రికెటు ప్రపంచ కప్పును జరుపన్
దాంతిని వెలుగగ జేసిన
శాంతిని-ఆస్ట్రేలియాను చక్కగ గొలుతున్

(7-3-2009 న ఆస్ట్రేలియామొదటి సారి మహిళా క్రికెట్ కప్పు పోటీ జరిపింది)

-రాధశ్రీ
సెల్:9494481210

అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా..

ఆకట్టుకున్న మహిళల ప్రతిభ

అపర్ణ కనుమూరి

లలితాదాస్

హైదరాబాద్, మార్చి 6:అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా బుధవారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో ఉమెన్ టుడే పబ్లికేషన్ తరపున ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్, చేతి ఎంబ్రాయిడరీ "రామాయణం" చిత్ర మాలిక ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ చిత్రకారిణి, సైకాలజిస్ట్ లలితా దాస్ గారు "లలితం" ఆర్ట్స్ పేరు తో చిత్రించిన పెయింటింగ్స్ మహిళా సమస్య లనే కాదు పరిష్కారాలు సూచించేలా ఉన్నా యి. ఆమె వేసిన చిత్రాలు సమా జానికి దిక్సూచి గా ఉన్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజకీయ నాయకులు డాక్టర్ వెన్నెల, పి. విజయారెడ్డి అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారు ఎదుర్కొనే సమస్యలు ఎప్పటికప్పుడు రూపాంతరం చెందుతున్నాయి. వాటిని ఎదుర్కోవాలంటే మహిళలు సంఘటితం కావాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో అపర్ణ కనుమూరి గారు చేతి ఎంబ్రాయిడరీ తో తయారు చేసిన రామాయణం చిత్ర మాలిక ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి రోజూ దాదాపు పది గంటల పాటు కొన్ని నెలలుగా శ్రమించి అపర్ణ గారు రూపొందించిన రామాయణం అబ్బుర పరిచింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న అరుణా ఆటోడ్రైవర్ ను సన్మానించారు. ధైర్యం గా మహిళలు ముందడుగు వేయాలని ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న మహిళా కమిషన్ మాజీ సెక్రటరీ సరళ రాజ్యలక్ష్మి గారు, డాక్టర్ హరిణి గారు సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యశోద, రాజేశ్వరి కళ్యాణం, సూర్యకుమారి, అరుణా, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అరుణను సత్కారిస్తున్న ప్రముఖులు వెన్నెల, విజయారెడ్డి



చెట్టును ఢీకొన్న కారు.. ఒకరు మృతి..

ఖమ్మం, మార్చి 6:ప్రమాదవశాత్తు కారు చెట్టును ఢీకొనడంతో ఒకరు మృతిచెందిన ఘటన తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల వద్ద ప్రమాదవశాత్తు చెట్టును కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముదిగొండకు చెందిన పందిరి గౌతమ్ (23) అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

రంగినేని ఎల్లమ్మ
సాహిత్య పురస్కార ప్రదానోత్సవం - 2023
10 మార్చి, 2024, ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : రంగినేని చారిటబుల్ ట్రస్టు, కరీంనగర్ రోడ్, సిరిసిల్ల.

ముఖ్య అతిథి
శ్రీ డి.వి.వి. ప్రసాద్
సంపాదకులు, 'ఈనాడు' దినపత్రిక, హైదరాబాద్

విశిష్ట అతిథి
'లోకకవి' అందెశ్రీ
కవి, వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత

సభాధ్యక్షులు
శ్రీ జూకంటి జగన్నాథం
కవి, రచయిత, సిరిసిల్ల

పురస్కార పరిచయం
శ్రీ మద్దికుంట లక్ష్మణ్
కన్వీనర్, పురస్కార కమిటి

జ్యోతి ప్రకాశనం
శ్రీమతి జిందం కళాచక్రపాణి
చైర్ పర్సన్ పురపాలక సంఘం, సిరిసిల్ల

పుస్తక పరిచయం
శ్రీ యం. నారాయణ శర్మ
విమర్శకులు, సంస్కృతాంధ్ర అనువాదకులు

పురస్కార ప్రదాత
శ్రీ రంగినేని మోహన్ రావు
అధ్యక్షులు, రంగినేని ట్రస్ట్ & పురస్కార కమిటి

సభానిర్వహణ
డా॥ పత్తిపాక మోహన్
అసిస్టెంట్ ఎడిటర్, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

రంగినేని ఎల్లమ్మ పురస్కారం - 2023 గ్రహీత
శ్రీ వంశీకృష్ణ
'రెప్పవాలని రాత్రి' కవితా సంపుటి

వందన సమర్పణ
శ్రీ నవీన్ కుమార్
కోశాధికారి, రంగినేని చారిటబుల్ ట్రస్ట్

ఉ. 9.40 ని.లకు శ్రీమతి బి.అనూష యశస్విని బృందం శాస్త్రీయ నృత్య కార్యక్రమము

ఆహ్వానించువారు
రంగినేని మోహన్ రావు అధ్యక్షులు, రంగినేని చారిటబుల్ ట్రస్ట్ & కార్యవర్గం
మద్దికుంట లక్ష్మణ్, కన్వీనర్, పురస్కార కమిటి & సభ్యులు

మార్చి 15వ తేదీ నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు

-10వ తరగతి పరీక్షలు జరిగే స్కూళ్లలో మాత్రం మధ్యాహ్నం క్లాసులు
-ఏప్రిల్ 24న ప్రస్తుత విద్యాసంవత్సరానికి చివరి పని దినం
-2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న ప్రారంభం

హైదరాబాద్ మార్చ్ 6 (ఎస్ ప్రెస్ న్యూ స్); మార్చి 15వ తేదీ నుంచి రాష్ట్రంలో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. క్రమంగా ఎండలు పెరుగుతున్న వేళ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రోజుల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. అయితే.. 10వ తరగతి పరీక్షలు జరిగే స్కూళ్లలోమాత్రం మధ్యాహ్నం క్లాసులు నిర్వహిస్తారు. ఒంటిపూట బడులతో పాటుగా వేసవి సెలవుల పైన స్పష్టత వచ్చింది. పదో తరగతి పరీక్షలకు కేంద్రాలున్న పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం నుంచి పూట బడులను నిర్వహిస్తారని విద్యాశాఖ పేర్కొంది. ఈ స్కూళ్లలోముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. తర్వాత తరగతులుకొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత.. యథావిధిగా ఉదయం పూట తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ అన్ని పాఠశాలలకు అదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఏప్రిల్ 24న ప్రస్తుత విద్యాసంవత్సరానికి చివరి పని దినంగా పేర్కొన్నారు.

ఏప్రిల్ 25 నుంచి జూన్ 11వ తేదీ వరకువేసవి సెలవులు ప్రకటించనున్నారు. తిరిగి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల పైన ప్రభుత్వంఅధికారికంగా ప్రకటన చేయవలసి ఉంది. గతం కంటే ఈ సారి వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగాఉంటుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో, ప్రభుత్వం పాఠశాలల్లో ఒంటిపూట బడులనిర్వహణ పైన నిర్ణయం ప్రకటించింది.

గ్రూప్-1, 2, 3 పరీక్షల తేదీలు ఖరారు చేసిన టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్ మార్చ్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన చేసింది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన తేదీలను ఖరారు చేసింది. గ్రూప్ -2 రాతపరీక్షలను ఆగస్టు 7, 8 తేదీల్లో, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది.జూన్ 9వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించనున్నట్లు ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 కింద 563, గ్రూప్-2లో 783, గ్రూప్-3 కింద 1388 పోస్టులను భర్తీ చేయనున్నారు.

ఏప్రిల్ 8 న సూర్యగ్రహణం..

– ఇది పగటిపూట రాత్రి లాంటి పరిస్థితిని సృష్టిస్తుంది
-2044 వరకు యునైటెడ్ స్టేట్స్‌లో కనిపించే చివరి సంపూర్ణ సూర్యగ్రహణం

న్యూ డిల్లి మార్చ్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);2024లో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఆకాశంలో అరుదైన ఖగోళ సంఘటనను ప్రపంచం చూస్తుంది. సూర్యుడిని పూర్తిగా కప్పి ఉంచే గ్రహణం చాలా అరుదుగా ఉంటుంది. ఇది పగటిపూట రాత్రి లాంటి పరిస్థితిని సృష్టిస్తుంది.సంపూర్ణ సూర్యగ్రహణం ఏప్రిల్ 8, 2024న సంభవిస్తుంది. సూర్యకాంతి పూర్తి ప్రకాశంతో తిరిగి రావడానికి ముందు వీక్షకులు తమ ప్రత్యేక సోలార్ గ్లాసెస్‌ను తీసివేసే క్షణకాలం పాటు తెరిచిన కళ్లతో చూడగలిగే ఏకైక గ్రహణం ఇది.చంద్రుడు సూర్యుడిని పూర్తిగా నిరోధించే సంక్షిప్త వ్యవధిలో, సంపూర్ణత అని పిలువబడే సమయంలో మాత్రమే గ్రహణ అద్దాలను తీసివేయడం సురక్షితం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2044 వరకు యునైటెడ్ స్టేట్స్‌లో కనిపించే చివరి సంపూర్ణ సూర్యగ్రహణం అవుతుంది.

ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ
సౌజన్యంతో

శ్రీమతి గడ్డం సులోచన
రచించిన
నానీ లోచనాలు
కవితా సంపుటి ఆవిష్కరణ సభ

తేది శనివారం 9 మార్చి 2024 ఉదయం గం॥10-00 లకు
రవీంద్రభారతి సమావేశ మందిరం
(మొదటి అంతస్తు), హైదరాబాద్

ముఖ్య అతిథి / ఆవిష్కర్త
ఆచార్య డా॥ ఎన్. గోపి
కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పూర్వ వైస్-ఛాన్సలర్, తెలుగు యూనివర్సిటీ

సభాధ్యక్షులు
ప్రొఫెసర్ సూర్యాధనంజయ్
పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

కృతి స్వీకర్త
డా॥ ఉదారి నారాయణ
ప్రముఖ కవి

ఆత్మీయ అతిథులు
శ్రీ కుడికాల వంశీధర్
ప్రముఖ కవి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

డా॥ జి. ఆదినారాయణ
నానీల కవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, సికింద్రాబాద్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆహ్వానించువారు
కొమ్ముడి లక్ష్మీనారాయణ రెడ్డి

నేటినిజం
సాహితీ కిరణాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 7-3-2024

బంజారా నానీ

మా వేషధారణ
మీకు ఫ్యాన్సీ డ్రస్సే
మా సంప్రదాయంలో
పేరిన మీగడది!

-డా॥ సూర్యాధనంజయ్
సెల్:9849104187

సంబరం

తెలివిగా
మాట్లాడుతున్నాననుకోకు
తెలిసిందే
మాట్లాడాలని మరువకు.
మనసును
కష్టపెట్టకు
శరీరాన్ని
సుఖపెట్టకు
మనసులో
ముసురు
ఎవరికీ
ఎసరు
ఫోన్‌లో మాట్లాడుతున్నది
ఒక్కరే అనుకోకు
పక్కనున్న జీవితభాగస్వామి
ప్రభావాన్ని మరువకు

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

పుస్తక సమీక్ష

వ్యవస్థ అవలక్షణాలపై చైతన్యపరిచే రాంకిషన్ పాటలు

సమాజంలో పాటలకున్న ప్రాధాన్యత మాటల్లో చెప్పలేం. శ్రమను మరిచేందుకు సాధనమైన పాట ఆహ్లాదానికి ఊపిరి పోస్తుంది. ఉద్యమాలకూ పాటలు జీవం పోస్తాయి. సామాన్యుడికి దగ్గరయ్యే పాటలు ఉత్తేజాన్నిస్తాయి. ప్రజలను సంఘటితం చేస్తాయి. ఉద్రూతలూగిస్తాయి. పోరుబాటలో నడిచేలా చేస్తాయి. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నేటి తెలంగాణ సాధన పోరాటం వరకు ఎన్నో ఉద్యమాల్లో పాట ప్రభావం చెప్పుకోదగింది. అందుకే ఎందరో కవులు పాటను ఆయుధంగా మలిచి, ప్రజా ఉద్యమాలను నిర్మించారు. జనబాహుళ్యంలో అంతటి గొప్ప ప్రభావాన్ని ఏర్పరచే పాటను జనరంజకంగా తీర్చిదిద్దగల ప్రతిభావంతుడైన కవి గొల్లపెల్లి రాంకిషన్.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి. ఈ పుణ్యక్షేత్రం పేరు వినగానే "భూషణవికాస! శ్రీ ధర్మపుర నివాస!/దుష్ట సంహార! నరసింహ! దురితదూర!" అనే మకుటం, ఆ మకుటంతో శేషప్ప కవి రచించిన నృసింహశతకం గుర్తుకొస్తాయి. ఇక్కడి నరసింహస్వామి దేవాలయం, పక్కనే ఉన్న గోదావరి నది ఎందరో కవులకు ప్రేరేపణగా నిలిచాయి. ఈ నేలపైనే పుట్టిన గొల్లపెల్లి రాంకిషన్ కూడా బహుశా అందుకే తొలినాళ్లలోనే భక్తిగీత రచనలు చేయడంతో పాటు 'నా-నీ ధర్మపురి నరహరి శతకం' అనే పేరుతో వచన పద్య శతకాన్ని వెలువరించారు. 'ఇవీ తెలుగు దేశం', "శ్రీ మణికంఠ గీతార్చనం', 'సంగీత గీత' మొదలైన గ్రంథాలను తెలుగు సాహిత్యానికి అందించారు. 'లబ్ డబ్' అనే పేరుతో ఫెంటోల గ్రంథాన్ని ప్రచురించారు. 'వందే విష్ణుమ్', 'శ్రీ వేంకటేశం' మొదలైన భక్తిగీతాల సంపుటాలను వెలువరించారు. 'నేనే నువ్వై ప్రేమై', 'చెమ్మగిల్లిన గుండె' మొదలైనవి రాంకిషన్ కవితాసంపుటాలు. సాహిత్యంతో పాటు సంగీతంపై ఉన్న సాధికారతతో 'శ్రీ మణికంఠ మహిమ', 'శ్రీ మణికంఠ గీతార్చనం', 'శ్రీ సాయి బృందావనం' తదితర ఆడియో ఆల్బమ్ లను కూడా రాం కిషన్ రూపొందించారు. ఆయన వెలువరించిన గీతాల సంపుటి 'స్పృహ'. ఇందులో 108 గీతాలున్నాయి. ఇవన్నీ పాడుకోవడానికి వీలుగా రాయడం విశేషం.

వస్తుపరంగా చూస్తే దేశభక్తితో పాటు అభ్యుదయ భావాల పాటలు ఈ సంపుటిలో ఉన్నాయి. భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని రాంకిషన్ ఇలా చెప్తారు.

"భాషలనెన్నో కలిగిన గాని
భావన ఒకటిగ మసలే దేశం
ప్రాంతాలుగ ఎన్నున్నా ఆసేతు
హిమాచల అఖండ దేశం"

భాషాపరంగా వైవిధ్యమైన ప్రయోగాలు ఈ సంపుటిలో కనిపిస్తాయి. ప్రాచుర్యంలో ఉన్న సామెతలను సందర్భానుసారం ప్రయోగించడం రాంకిషన్ పాటల్లో కొన్నిచోట్ల కనిపిస్తుంది.

"ఆదిలోనె అణిచెయ్యక ? సోది
నియతులెందుకు
దారి గుంతలెందుకు ? వీధి
చీకటెందుకు
మన మొకమే బాగులేక
అద్దమునునుడెందుకు"

'మొఖం బాలేక అద్దాన్ని నిందించడమెందుకు?' అనే సామెతను పై పంక్తుల్లో చూడవచ్చు. సామెతలను కొద్దిగా రూపం మార్చి రాయడమూ రాంకిషన్ పాటల్లో అక్కడక్కడా చూడవచ్చు.

"హక్కులంటే ఎంత ప్రీతి ప్రతి
ఒక్కరికీ
బాధ్యతల ఊసే పట్టదు
జనాలకెవ్వరికీ
మినహాయింపే లేదు
అమాత్యులైనా సామాన్యులైనా
ఓటేసే వరకే స్వీట్ మల్లన్న-
ఓటు వేసేసాక హేట్ మల్లన్న"

'ఏరు దాటేదాకా బోటు మల్లన్న-ఏరు దాటినాక బోడి మల్లన్న' అనే లోకోక్తి కొద్ది తేడాతో ఈ పంక్తుల్లో కనిపిస్తుంది. మార్పు చెందించిన సామెతను ప్రయోగించడం ఇక్కడ ఈ కవి ప్రత్యేకతగా చెప్పుకోవాలి.

పాట నిర్మాణపరంగా ఏకరూపతను కూడా రాం కిషన్ పాటల్లో చూడవచ్చు. 'ఆచూకీ చెప్పండి మిత్రులారా' అనే పాటలో మానవత్వం కరువైందన్న ఆవేదన వ్యక్తం చేస్తారు కవి.

"ఆచూకీ చెప్పండి మిత్రులారా
వెదకి కాస్త కనిపెట్టండి
నేస్తాల్లారా"

అనే పంక్తులతో ఈ పాట ప్రారంభమవుతుంది. ఇందులో మొదటి చరణం ముగింపు వాక్యాలు కింద చూడవచ్చు.

"మాయమైపోయింది మనుషుల్లో
మానవత
అడుగంటిపోయింది గుండెల్లో
ఆర్ద్రత"

గుండెల్లో చెమ్మ అడుగంటిపోయిందని కవి చెప్పడం ఇక్కడ కనిపిస్తుంది. రెండో చరణం చివరి పంక్తులు చూస్తే,

"తప్పిపోయెనెక్కడో లోకంలో
మానవత
ఇంకిపోయింది మనసుల్లో ఆర్ద్రత"

అని పేర్కొంటారు కవి. ఇదే పాట మూడో చరణంలో కవి ఇలా పేర్కొంటారు.

"చరిత్రగా మారింది ప్రపంచాన
మానవత
ధరిత్రిలో కరువైంది చెమరించగ
ఆర్ద్రత"

ఈ పాటలో కవి మానవత గురించి, ఆర్ద్రత గురించి మాట్లాడుతున్నారు. ఇవి రెండూ కరువైపోయాయన్న వేదన కవిది. పల్లవిలో మానవత్వం గురించి మాట్లాడుతూ కనుమరుగైందన్నారు. మొదటి చరణంలో మానవత్వం మాయమైందన్న కవి, మూడో చరణంలో ఎక్కడో తప్పిపోయిందన్నారు. ఇక చివరి చరణానికి వచ్చేసరికి ఆ మానవత్వం చరిత్రలో కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే ఇక మానవత్వం కనబడదని, చరిత్ర పుటల్లో మాత్రమే నిక్షిప్తమైందని కవి ఇక్కడ చెప్తున్నారు. అదే విధంగా ఆర్ద్రత గురించి చెప్తూ, గుండెలోనూ మనసులోనూ ఆర్ద్రత కనబడడం లేదని నిక్కచ్చిగా పేర్కొన్నారు. హృదయంతో చేసే పనుల్లో ఆర్ద్రత లేకుండా పోయిందని, మనసు పెట్టి చేయాల్సిన పనులను కూడా ఆర్ద్రత లేకుండానే చేస్తున్నామని కవి ప్రస్తావిస్తున్న సందర్భమిది. ఆర్ద్రత అడుగంటిపోయిందని మొదటి చరణంలోనూ, ఇంకిపోయిందని రెండో చరణంలోనూ చెప్పిన కవి మూడో చరణానికి వచ్చేసరికి ధరిత్రిలో కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా ఏకరూపత, క్రమత సాధించారు కవి.

మనిషి స్వార్థజీవి. ఈర్ష్యాద్వేషాలు ఎక్కడ చూసినా కనబడుతున్నాయి. అసూయతో అణగదొక్కేందుకు ప్రయత్నించడం, ఉన్నత స్థాయికి వెళ్తున్నవారిని కాలు పట్టి కిందికి లాగే ప్రయత్నం చేయడం అక్కడక్కడా కనబడుతున్న వాస్తవాలు. ఈ వాస్తవాలకు కవిత్వ రూపం ఇచ్చారు గొల్లపెల్లి రాంకిషన్. 'చిన్న మొలకకూ లేవు' అనే కవిత ఇలా ప్రారంభమవుతుంది.

"చిన్న మొలకకూ లేవు
రామచిలకకూ లేవు
వాన చినుకుకైన లేవు వాగు
వంకకింక లేవు
నీకేలనో ఓ మనిషీ ఇంతటి
ఈర్ష్యాద్వేషాలు"

సమకాలీన పరిస్థితుల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూనే భాషా సౌందర్యం ఏ మాత్రం తగ్గకుండా రాయడం ఈ పాటలో చూడవచ్చు. ఈ పంక్తుల్లో 'మొలక- చిలక-చినుకు' పదాల ప్రయోగాన్ని పరిశీలిస్తే ఈ విషయం తెలుసుకోవచ్చు. ఈ పాటలోనే మొదటి చరణం ఇలా సాగుతుంది.

"నీ కళ్ల మంట వల్ల నీవే
దుఃఖింతువు
నీ కడుపు మంట నీకే దహన
హేతువు"

ఈ పంక్తుల్లో రెండు రకాల మంటలు కనబడతాయి. 'కళ్ల మంట', 'కడుపు మంట' అనే రెండు జాతీయాలను ఒకేసారి వెంటవెంట ప్రయోగించడం కవికి భాషపై ఉన్న పట్టుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ రెండూ నష్టదాయకాలు అని చెప్తూ 'కళ్ల మంట' గురించి మాట్లాడుతున్నప్పుడు 'దుఃఖం' అని, 'కడుపు మంట' గురించి చెప్పేప్పుడు 'దహనం' అని చెప్పడం కవి ఆలోచనా సామర్థ్యానికి, పదప్రయోగ నైపుణ్యానికి తార్కాణాలు. దుఃఖం కంటి ద్వారా వస్తుంది. జఠరాగ్నికి మూలం ఉదరం. అందుకే కళ్ల మంట దుఃఖానికి కారణమని, కడుపు మంట దహన హేతువని ఇక్కడ కవి చెప్తారు. ఈ ఆలోచనాధారను కొనసాగిస్తూ చివరి చరణం కింది విధంగా కొనసాగుతుంది.

"సూర్యునిపై ఉమ్మితే
పడుతుంది నీపైనే
విద్యుత్తును ముట్టుకుంటే
ఎప్పటికీ నీకు హానే"

సూర్యుడిపై ఉమ్మడం, విద్యుత్తును ముట్టుకోవడం అనే రెండు ఉదాహరణలు చెప్పడం ద్వారా తాను వివరించే అంశానికి సాధికారత కల్పించారు కవి.

పాశ్చాత్య నాగరికత ప్రభావం దేశంలో విస్తృతంగా కనబడుతోంది. ఈ ప్రభావం వెర్రి తలలు వేస్తోంది. పార్టీల్లో ఈ ప్రభావం శ్రుతి మించి రాగాన పడుతోంది. ఈ అంశంపై రాం కిషన్ రాసిన పాట 'వికృతంగ మారుతున్నాయి బర్త్ డే పార్టీలు'. నేటి కాలం బర్త్ డే పార్టీల గురించి కవి ఈ విధంగా పేర్కొంటారు.

"వింత వింత పోకడలతో
విసుగునొసగుతున్నాయి
లేటెస్టు ఫన్నంటూ లేకిగా
తెగబడుతున్నాయి
బర్త్ డే బంప్స్ పేర బండ
బాదుడెందుకో
తినే కేకు మొకానికి పూసి
నాకుడేమిటో"

పుట్టినరోజు వేడుకల పేరు మీద జరిగే లేకి వ్యవహారాలన్నీ పోవాలన్న ఆకాంక్షను ఈ పాటలో కవి వ్యక్తపరుస్తారు.

ఈ వ్యవస్థలోని అవలక్షణాలు దూరం కావాలన్న కోరిక ఈ కవిది. ఆ దిశగానే గొల్లపెల్లి రాంకిషన్ పాటలు ప్రజలను చైతన్యపరుతులను చేస్తాయి.





ప్రతులకు:
-డా॥ గొల్లపెల్లి రాంకిషన్
సెల్:9849693324.

-డా॥ రాయారావు సూర్యప్రకాశ్ రావు
9441046839

జర్నలిస్టుల పాత్ర ఎప్పుడూ ప్రతిపక్షమే

ఎస్. వెంకటనారాయణకు పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారం ప్రదానం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. వేదికపై సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, సీనియర్ సంపాదకులు కె. రామచంద్రమూర్తి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, పాశం యాదగిరి, ప్రొ॥ హరగోపాల్ తదితరులు.

పొత్తూరి స్మారక పురస్కార సభలో సీఎం రేవంత్

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎప్పుడూ ప్రతిపక్షమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ నాయకులు మోర్ పవర్ అంటే, జర్నలిస్టులు మోర్ ఫ్రీడమ్.. అని వ్యాఖ్యానించారు. మంగళవారం రవీంద్రభారతిలో పొత్తూరి వెంకటే శ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రదానోత్సవ సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. కార్యక్రమంలో ఎస్. వెంకటనారా యణకు పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలు వెలికి తెచ్చి పరిష్కరింపజేయడం జర్నలిస్టులకే సాధ్యమని పేర్కొన్నారు. పరిపాలనలో అనుభవజ్ఞు లు సూచనలు తీసుకుని మా ప్రభుత్వం ముందుకు వెలుతోందని తెలిపారు. వివిధ రంగాల్లో జాతీయ స్థాయిలో తెలుగువారి పాత్ర తగ్గుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఇది మనకు ప్రమాద కరమైన పరిణామమని అన్నారు. జాతీయస్థాయిలో తెలుగు వారి పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రా యపడ్డారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీపై ప్రభావి తం చేసే వారిని ప్రోత్సహించే బాధ్యత మా ప్రభు త్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు పత్రికా సంపాదకులు ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, సీనియర్ సంపాదకులు కె. రామచంద్రమూర్తి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, పాశం యాదగిరి, ప్రొ॥ హరగోపాల్ సీనియర్ జర్నలిస్టులు తదితరులు., పాల్గొన్నారు.

గుల్జార్ కో ప్రేమలేఖ

జయహో గుల్జార్ జీ!
జీవనయానంలో కీర్తి శిఖరాల్లో
పరిపూర్ణతని ఆస్వాదిస్తోన్న మిమ్మల్ని
జ్ఞానపీఠం వరించడం
మీ సాహితీ నిజాయితీకి
నిబద్ధతకి కొలబద్ద...

అది గజల్ అయినా కవిత అయినా
హిందూస్తానీ
పదపరిమళాల విన్యాసాల్తో
హృదంతరాళం హత్తుకునే
సినీ గీతమేదైనా
మాలాంటి సగటు అభిమానిని
అలరించేదే ఉల్లాస పరిచేదే
ఉర్రూతలూగించేదే!
చెలకల్లో నారుమడుల్లో గనిలో వనిలో
చెమటనదులు పారించే శ్రామికులకైనా
మసక వెన్నెలరాత్రుల్లో నిద్రకు దూరమై
విరహ వేదననుభవించే ప్రేమికులకైనా
చిమ్మచీకటి బతుకుల్లో గజగజ వణికే
గరీబు జీవితాలకైనా
మీ ఓదార్పు పాట ఒక వెచ్చని నెగడు
ఒక చల్లటి ఉపశమనం!
అన్ని రుతువుల్లో అన్ని కాలాల్లో మీ గీతాలు
సరితూగే సంగీత ధ్వనుల్తో గమకాల్తో
ఖండ ఖండాతరాల్లో
ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.
మీ సాహితీ సౌంభాలకి మేం
ఫిదా అవుతున్నాం..
అందుకే
ఎనలేని కీర్తి సోపానాలని
అధిగమిస్తోన్న మీరు అందుకోండి
గుల్జార్ సాబ్
మా ప్రేమలేఖ!!

-దామెర రాములు
9866422494

లోకం తీరే అంత...!

నువ్వెన్ని వెలుగులు పంచి,
వెన్నెల కురిపించినా
నిన్నెవరూ గుర్తించ సాహసించరు
పైగా నీ మీంచే దాటెల్లి పోతారు
లోకం తీరే అంత..!

నువ్వెన్ని పన్నీటిని చిలుకరించి
పరిమళాలను పంచినా
చూసీ చూడనట్టే పోతారు
ఎదురుపడ్డా ముఖం తిప్పుకుంటారు
లోకం తీరే అంత..!

నువ్వెంత తొవ్వ చూపి
తోడు నిచ్చి నీడ పంచినా
నిన్నెవరూ లెక్కించ ఉపక్రమించరు
పక్కనుంచే తోసుకుంటూ దూసుకుపోతారు
లోకం తీరే అంత..!

అరొక్కటి పంచి
అరచేతుల్లో నడిపించినా
అవసరం తీరాక అపరిచితుల్లా మారి
తప్పుకు పోతారే తప్ప
తిరిగి చూడరు గాక చూడరు..
లోకం తీరే అంత.

నువ్వు నివురై
ఆవిరయ్యాక గానీ,
నీలోని ఆర్తి,ఆర్ద్రత
గుడ్డి లోకాన్ని కదిలించదు
కరిగించదు
అప్పటికి గానీ,
ఓ రెండు మంచిమాటలు
రాల్చ సాహసించరు

మనిషి గతించాక ప్రసాదించే
అవార్డులు పురస్కారాలు
ఎవరి కోసమంటారు.!
అందుకే..
అక్కరకు రాని లోకాన్ని
స్మరించడం మాని
నీ కోసం నువ్వే
సెలయేరులా ప్రవహిస్తూ జీవించాలి..!

-నాంపల్లి సుజాత
9848059893

సంఘటితశక్తిగా మహిళలు ఎదగాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ఐఎఎస్ (రి)

మహిళా రచయితల్లో సంఘటిత శక్తిని ఏకం చేస్తూ ముందుకు సాగుతున్న అక్షరయాన్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి గారు ఆకాంక్షించారు.

"స్వర్ణ ద్వీపం" పుస్తకావిష్కరణలో సి. పార్థసారథి. వేదికపై ఐనంపూడి శ్రీలక్ష్మి, స్వాతి శ్రీపాద, విశ్వైక, హృషికేశ్ పాండా తదితరులు.

మహిళామణులు, హైమా వతి భీమన్న, ఆలూరి విజయలక్ష్మి, బండా సరోజన, శ్రీమతి లక్కరాజు నిర్మల, శ్రీమతి రాణి సల్లమోతు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రంగరాజు రంగారావు రచించి, రాయారావు

సభలో ప్రసంగిస్తున్న సి. పార్థసారథి, ఐనంపూడి శ్రీలక్ష్మి,

కవి సమ్మేళనంలో పాల్గొన్న కవయిత్రులు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజు రవీంద్ర భారతిలో "స్వర్ణ ద్వీపం" పుస్తకావి ష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సివిల్స్ లో టాపర్గా నిలిచిన ఒరియా ఐఎఎస్ అధికారి (విశ్రాంతి)హృ షికేశ్ పాండా ఒరియా లో రాసిన నవలను ఇంగ్లీషు లోకి లిపి పుష్పా నాయక్ గారు అనువదించగా తెలుగులోకి స్వాతి శ్రీపాద గారు అనువదించడం అభినందనీయం అన్నారు. పుస్తకాలు చదివే అలవా టును అందరూ అలవర్చు కోవాలని ఆయన సూచించారు . సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ ల గురించి పుస్తకాలే ముందు తరాలకు అందిస్తాయని ఈ సందర్భంగా పార్థసారథి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఒరియా రచయిత హృషికేశ్ పాండా మాజీ ఐఏఎస్, రచయితలు లిపి పుష్ప నాయక్ స్వాతి శ్రీపాద, పాలపిట్ట పబ్లికేషన్స్ గుడిపాటి వెంకటేశ్వర్లు, అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మహిళా రచయితల కవి సమ్మేళనం అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్ మరియు సీతా చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమతి ఐనంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో మహిళా సంబురాలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో వివిధ భాషల కవితలను మహిళా రచయిత్రులు చదివారు. దాదాపు 50 మంది మహిళా రచయితలు కవి సమ్మేళనం లో పాల్గొన్నారు. తెలుగు మలయాళం కన్నడ ఉర్దూ హిందీ ఇంగ్లీష్ తదితర భాషల్లో మహిళ కవులు తమ కవితలను వినిపించారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విశ్వేశ్వర్ రావు స్వరకల్పన చేసిన 'భారతీయ వనిత' ఆడియో ఆవిష్కరణ వైభవంగా జరిగింది.

ఈపాటకు సంగీతం సత్యదీప్ శర్మ సమకూర్చగా అమరవాది శ్రీవాత్సవ గానం చేశారు. ఆసాంతం మహిళ గొప్పతనాన్ని చాటిన ఈ పాట విని పాల్గొన్న మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రచయితలతో పాటు ఉర్దూ, కన్నడ, హిందీ, మరాఠీ భాషల మహిళా రచయితలు కూడా పాల్గొనడం అభినందనీయం.

-యశోద

కొత్త చిగురులదే వెలుగు

నదీ తరంగాలు ఒడ్డును తాకి
అలలు వెనక్కి వెళుతున్నాయి
అలల్లో గుసగుసల సందడి
పచ్చని ఆకులు తరగలపై
పడవల్లా ప్రయాణిస్తున్నాయి
పక్షుల గుంపులు రంగురంగుల గాలిపటాల్లా
ఆకాశంలో ఎగురుతున్నాయి
పచ్చిక బయళ్ళలో గొర్రెల మందలు
పరకలు కొరుకుతున్నాయి
వాటి కళ్ళల్లో మెరుపులు
ఆ పక్షి ఒక్కొక్క గింజ కొరుకుతున్నప్పుడు దాని కళ్ళల్లో
నక్షత్రాల జాతర
రాస్తాకి ఇరువైపులా చెట్లు
పున్నాగ పూలు రాలుతున్నప్పుడు
తెల్లని తివాచీ పరిచినట్లుంది
సున్నితమైన రాగాలన్నీ నల్లమబ్బుల నుండి
వర్షపు చినుకుల్లా వినిపిస్తున్నాయి
ఎన్నో వైరుధ్యాలు
మళ్లీ ఎంతో పునరుజ్జీవనం
సముద్రం రంగులు మారుతుంది
ఇసుక తిన్నెల మీద పడిన
పాదముద్రలు మెదడులో
స్మృతులౌతున్నాయి
దేశ అంతరంగంలో చారిత్రక గుర్తులన్నీ.
పునర్ముద్రితమవుతున్నాయి
ఆ ఇసుకలో ఎంతో వెన్నెల ఇంకిపోయింది
తవ్వేకొద్ది బయటపడుతున్న బౌద్ధ స్తూపాలు
నదీ జలాల్లో స్నానం చేస్తున్నాయి
నిశ్శబ్దం నుండి ఏదో తుఫాను గర్జన
సమభావన కోసం సమరం
నదీమ గర్భంలో సుడులు
మూలవాసుల మెదడులో కదలికలు
ఆ కదలికలు సమూహాలవుతున్నాయి
గుండె కొలుములో తాత్విక ఆయుధాలకు పదును
తత్వంలో యుద్ధం ఉంది
తత్వంలో జీవితం ఉంది
తత్వంలో ఘర్షణ ఉంది
తత్వం ఓ జీవన సమరం
కథకూ, చరిత్రకూ యుద్ధం
కథనానికి, పురాతత్వానికి సమరం!
మానవ పరిణామం ఒక సందేశం
బ్రతకడం ముఖ్యం కాదు
అది సజీవమై ఉండాలి
మనిషిని పునర్నిర్మించే పరికరాలు
కళ్ళముందే ఉన్నాయి
ఎవరో ధ్వనులు చేస్తూ జీవిస్తున్నారు
వాటికి శృతులు లేవు
మతులు మందగించిన దగ్గర రాళ్లు పెత్తనం చేస్తాయి
నీటి అలల మీద రాగాలను
సృష్టిస్తున్న వాడు ఆదిమగీత సృష్టికర్త
కడలినే తంబుర చేయగల సామర్థ్యం అతనిది
ఆ కారంపూడిలో కొమ్ము బూర ఊదిన వారు
యుద్ధానికి సైన్యాన్ని సన్నద్ధం చేస్తున్నారు
డప్పు ఒక మేల్కొలుపు
పల్లెలు నిద్రలేస్తున్నాయి
సూర్యుడు వారి చరణాలకు వెలుగులు దిద్దుతున్నాడు
ఎవరు జనిస్తున్నారు?
ఎవరు మరణిస్తున్నారు?
చరిత్రలో త్యాగానికే కొండ గుర్తు
అతడు దళితవాడలోనే పుట్టాడు
ఇప్పుడు ఆకాశమంత ఎత్తున నిలబడ్డాడు
అది సజీవ రూపం
అది విద్యాకాంతులు వెదజల్లే సూర్య గోళం
అది కరుణ, ప్రేమ లు పంచే వెన్నెల సంద్రం
ఇకపోతే ఆ విరూపమైన విగ్రహం దగ్గర
ఎన్ని నాలుకలు
ధ్వనించి ధ్వనించి ఆగిపోయాయో!
అవి చర్విత చరణాలు
వాటికి చరిత్రలో చోటు లేదు
ఆ అంబేద్కర్ గీతం
ఇప్పుడు ప్రజల గుండెల్లో జ్వలిస్తుంది
ఆకులు రాలిపోతున్నాయి
కొత్త చిగురులదే వెలుగు
ఎక్కడ తవ్వినా తథాగత స్థూపమే !
గతం నుండే వర్తమానం
వర్తమానం నుండి భవిష్యత్తు
పరివర్తనే ఒక ప్రవాహం
ఒక ప్రజ్వలనం
ప్రజ్వలనం ఒక చైతన్యం
ప్రజ్ఞ ఒక జ్ఞానవీచిక
మాతృస్వామ్యం, నదీ నాగరికత
దేశీయం
తత్వం, జ్ఞానం, వివేచన మనిషికి
ఆయువులు
నిరక్షరత నుండి అక్షర సృష్టికి ప్రవాహం
ప్రపంచ మానవుల ఆవిర్భావం
ఇది అంబేద్కర్ యుగం
ఈ యుగంలో సజీవులమౌదాం
ఉద్యమీకరిద్దాం.

-మహాకవి డా॥ కత్తి పద్మారావు
9849741695

సహజత్వం, ఉట్టిపడే సందేశాత్మక కథలు

ప్రతులకు:
జె.బి. పబ్లికేషన్స్
జ్యోతి వల్లభోజు
సెల్:8096310140

శ్రీమతి రాధిక నోరిగారు భారతీయ ప్రవాసి. అమెరికాలో స్థిరపడ్డారు. గాయనిగా రచయిత్రిగా పేరు పొందారు. ఇంతవరకు 60 కథలు వ్రాసారని, ఇందులోంచి 22 కథలని ప్రస్తుత సంపుటి– 'అకాల వసంతం'లో ప్రప్రథమంగా ప్రకటించారని తెలుస్తున్నది.

తన ప్రవాస జీవితంలో ఎదుర్కున్న సంఘటనలు సమస్యలు సంఘర్షణలకు కథల రూపమిచ్చి మనకంది స్తున్నారు. తాను కన్నవీ విన్నవీ అనుభూతించినవీ కావటం వల్ల అతిసహజంగా ఉన్నాయి కథలు. ఉన్నత విద్య, మెరుగైన జీవితాలు జీతాలను ఆశించి వెళుతారు. అక్కడి పొరులు, అప్పటికే అక్కడా స్థిరపడిన మనవారితో, మనవారిలానే వాచ్చి స్థిరపడిన ఇతర దేశాలవారితో పోటీ పడాలి. Strggle for Exista nce, Survival of the Fittest అన్న సూత్రానికి అనుగుణం గా వీరి సమస్యలు కోకొల్లలు. చదువు, ఉద్యోగం డేటింగు పిల్లలు, అక్కడి భాష సంస్కృతి ఆహారం, ఆహార్యం అన్నీ సమస్యలే! అయినా మన వాళ్ళు ఎలా ఎదుర్కొని నిలద్రొక్కుకోగలిగారో ఈ కథలు చెబుతాయి. భారతీయ సంస్కృతి మరియు పాశ్చాత్య సంస్కృతుల మధ్య జరిగిన సంఘర్షణ ల గురించి వివరిస్తాయి. వీరి కథలు చదివిన కొందరు వీరి కథలలోని పాత్రలు, సంఘటనలు తమకు ఆపాదించుకుని రచయిత్రిని ప్రశ్నించా రట! అంతటి సహజత్వంతో అలరారు తుంటాయి రాధిక నోరిగారి కథలు.

సంకలనంలోని ప్రతి కథలోను, ఒక విశేషం ఉంటుంది. సందేశం ఉంటుంది. కథ, కథనం, ఎత్తుగడ, ముగింపు అన్నింటిలోనూ తనదైన ప్రత్యేకత చూపించారు రచయిత్రి.

స్థాలీపులాకన్యాయంగా కొన్ని కథల్లోకి వెళ్దాం.

శంకరం రీటయిర్డ్ వ్యక్తి. భార్య గతించింది. కూతురు కొడుకు వాళ్ళ అవసరార్థం కాస్త దూరాన ఉంటారు. ధాంక్స్ గివింగ్ హాలీడేస్‌లో సర్పయిజ్ ఉందని వాళ్ళను పిలుస్తాడు. తమ తల్లి స్థానంలో శంకరం కు ఇదువరకే పరిచయం ఉన్న 'లిండా' అనే 43-46 ఏళ్ళ యువతిని వాళ్ళకు పరిచయం చేస్తాడు. కూతురు మానసకు కొడుకు ఉదయ్‌లకు ఈ విషయం మింగుడు పడదు. 'అమ్మ స్థానం లిండాకు ఎలా ఇవ్వగలుగుతారు' అన్న కూతురి ప్రశ్నకు శంకరం జవాబు చాలా సముచితమైనదిగా అనిపిస్తుంది. జీవితం సాగించాలంటే జ్ఞాపకాలు ఒక్కటే చాలవు. ఆఫీసు నుండి ఇంటికి వస్తె పలకరించే వాళ్ళు కావాలి. కబుర్లు చెప్పేవాళ్ళు కావాలి జబ్బుపడితే మందులు ఇచ్చేవాళ్ళు కావాలి. ఇంకో 20-25 ఏళ్ళు బ్రతికే అవకాశం ఉన్న తనకు ఒంటరితనం శాపంలా పరిణమించినదని చెబుతాడు శంకరం. ఆరాత్రి అక్కా తమ్ముళ్ళిద్దరూ ఆలోచిం చుకుంటారు. తండ్రి ఆలోచనల్లోని యదార్థం గ్రహించిన వారై తండ్రి శంకరం ప్రపోజల్‌కు ఆమోద ముద్ర వేస్తారు.

కథలో రచయిత్రి శంకరం ఆలోచనల్ని, ఒంటరిస్థితిని సంఘటనలు ఉటంకిస్తూ చెప్పటం, కూతురు కొడుకు తండ్రి ఆలోచనల్లోని యదార్థం గ్రహించి తండ్రి ప్రతిపాదనకు ఆమోదముద్ర వేస్తారు. ఈ 'స్వీక్వెన్సు' అంతా రచయిత్రి వివరించిన తీరు బావుంది. తండ్రి స్థిరనిశ్చయం, పిల్లల తక్షణ స్పందన, రాత్రంతా ఆలోచించు కుని ఆమోదం వివరించిన తీరు, అత్యంత సహజంగా ఉంది 'అకాల వసంతం'' కథ. కథంతా చదివాక పాఠకుడు సైతం ఇది అకాల వసంతం కాదు సకాలమైనదే అన్న తీర్పునిస్తాడు.

ప్రవాసులు ఎక్కువగా ఆలోచించేది జీవిత సహచరి ఎంపిక. అమెరికాలో స్థిరపడిన వాళ్ళితై అక్కడి వాతావరణానికి సంస్కృతికి అలవాటు పడిపోతారు కనుక సమస్య ఉండదు. కాని అబ్బాయి, అబ్బాయి వేవు వాళ్ళు ఆలోచించేది, వాళ్ళు భారతీయ సంస్కృతిని ఎలా గౌరవిస్తారు? అసలు గౌరవం ఇస్తారా లేదా? పోనీ ఇండియా అమ్మాయిని తెచ్చుకుంటే చదువు ఉద్యోగాల సమస్య. ఇలాంటి విషయాల్లో కొంత సరిపెట్టుకోవటం నేర్చుకోవాలి. ఇండియా లోనైనా ఇంకెక్కడైనా, కోరుకున్నవి అన్నీ దొరకవు. సమస్యకు ఇచ్చే ప్రాధాన్యతను బట్టి నిర్ణయం తీసుకోవాలి అంటుంది రచయిత్రి **'అబ్బాయి పెళ్ళి'** కథలో. నిజమే కద! ఏకకాలంలో రెంటినీ పొందటం అసంభవం. రచయిత్రి కంక్లూజన్ చూడండి ''ఇవి ఉంటే అవి కావాలని, అవి ఉంటే ఇవి కావాలని, ఇవన్నీ ఉంటే ఇంకా ఏవేవో కావాలని హిరణాక్షవరాలు కోరే వారితో చాలాకష్టం (పే.40) అన్న సత్యాన్ని నున్నితంగా మనముం దుంచారు రచయిత్రి.

రచయిత్రి మొట్టమొదటి కథగా చెప్పబడే పొరుగింటి పుల్లకూర కథలో. సత్య, నిత్య ఇద్దరూ ప్రాణ స్నేహితులు. నత్యపెళ్ళయి అమెరికాకు వెళ్ళి అక్కడి జీవితంలోని బాధలు ఏకరువు పెడుతూ ఇండియాలో ఇలాంటి బాధలేవీ ఉండవని నిత్యను అభినంది స్తుంది. కాని నిత్యకూ బాధలుం టాయి. ముఖ్యంగా ఆర్థిక సంబంధమైనవి. తన స్నేహితురాలు నత్య అమెరికాలో హాయిగా, ఉందనుకుంటుంది. పొరుగింటి పుల్లకూర సామెతను ఇద్దరు స్నేహితురాళ్ళకు అన్వయిస్తూ పరస్పర కష్టసుఖాలను ఉత్తరాల రూపంలో చాలా చక్కగా వివరించారు రాధికగారు.

కథల్లో రచయిత్రి వెల్లడించిన మనో విశ్లేషణ, జీవితం అంటేనే సర్దుకుపోవటం అన్న కంక్లూజన్ సూచించడం రచయిత్రి పరిణతి చెందిన మనస్సుకు అద్దం పడుతుంది. కథల నిడివి కాస్త పెద్దగా ఉన్నా, పాఠకుడికి అలా అనిపించకుండా వివరించిన తీరు ప్రశంసనీయం. కథలన్నీ వసంతకాలపు కోకిల కూజితాల్లా, మనోల్లాసం కలిగిస్తాయి

– కూర చిదంబరం
సెల్: 8639338675

మన్నత్

1988లో వ్రాసిన కథ



–యాకూబ్

మా 'అబ్బ' మహ్మద్ మియ. నా సిన్నతనాన కావిడేసుకుని పక్కూర్లల కిరాణసామాను తినే కారపు చుట్లు, పకోడీలు, అరిశెలు.. ఇట్టాంటివి చెరో తట్టలో ఏసుకుని, ఎట్ట లేదన్న రానుపోనూ ఇరవై కిలోమీటర్లన్న తిరిగి బేరం చేసే టోడు. ఆయన మా అమ్మని చేసుకున్నంక వాళ్ళూరు చినగూడూరు వదిలిపెట్టి మా తాతర వాళ్ళూరు వచ్చిండు. అసలు మొదట మా తాత వాళ్లకు ఈయన తెలిసిండి కూడా చింత పండు నెత్తిమీద బెట్టుకుని ఊరూరు తిరుక్కుంట బేరం చేసుకుంట మా తాత వాళ్ళూరు వస్తే అట్ట ములాకత్ అయ్యింది. మా తాత బండెడు సంసారంల ఆడపిల్లలు ఆర్గురో ఏడుగురో. మా అమ్మ హూరకాంబీ చిన్నది. మా అబ్బకిచ్చి నిఖా చేసిండు. మా అమ్మమ్మ మా యమ్మ సిన్నప్పట్లనే చచ్చిపోయిం దట.

అట్ల మా తాత వాళ్ళూరు వచ్చినంక బేరం చేసుకుందమని, సామాను కొందమని కోమటోళ్లు కొట్టుల అడిగితే, తెలిసినోళ్లు ఎవ్వరైన వచ్చి జమానతు ఇస్తె సరుకు ఇస్తమన్నరంట మా తాతగాని మా మామ గాని జమానతు ఇయ్యలె. ఏం నమ్మకమనో ఏమో జమానతు మాత్రం ఇయ్యిలె ఆడబిడ్డను మాత్రం ఏం రికానా లేనోడికి నిఖా చేసిచ్చి ఇంట్లనుంచి బయటకు తోలిన్రుగాని సామానుకు జమానతు ఇయ్యలేదంట. అది మాయమ్మ హోలతు, మా తాత హోలతు.

ఏమి సేతునా అని, సిన్నప్పుడు నేర్చుకున్న తాపి పనికి కూలికి పోయి, గట్ల రెండేళ్లకే మేస్త్రి కూడా అయ్యిండు. తెచ్చింది తినడం ఎవరి పంచల్లో ఉండటం.

ఇదట్ల కుదరదని, రోజూ తాపీ పనికి వచ్చే రొట్టమాకురేవు బొర్ర రామక్క ఒక ఉపాయం చెప్పింది.

'అయ్యోయ్ సాయిబూ! ఈడేం తిప్పల పడ్తవుగానీ మీ ఊరొచ్చి గుడిసెసుకుని పుగాకు, బెల్లం, బీడీ.. అదీ ఇదీ పెట్టుకున్నవనుకో బూబమ్మ అని చూసుకుంటుంది. నువ్వేమో తాపీ పని చూసుకో పిల్లాపీసు అయితే యాడ సాలుద్ది! అది బోధ చేసింది రామక్క మాట ఆయన బతుకు నిలబెట్టింది.

రొట్ట మాకురేవు పట్టుమని యాభై ఇళ్లులేని ఊరు. ఊరు అనడం కంటే గుంపు. పక్కన బుగ్గవాగు ఊళ్ల ఏకులపోళ్లు ఎక్కువ లేరు. అదివి దేశం కాబట్టి కొయ్యోళ్లు అంటారే వాళ్లు. అందరు పిలిసేది, వాళ్లు సెప్పుకునేది 'దొరల సొట్టపోళ్ళు' మొత్తం వాళ్ల ఇళ్లే. చుంచోళ్లు అరెంవోళ్లు, ఇరపోళ్లు, కుంజోళ్ళు.. ఇట్లా ఆళ్ల- యింటిపేర్లు.

బొర్ర రామక్క కోతల రోజుల్ల కూలివపనుల మేస్త్రి.

మా నాయన కష్టపోతు. అడ్డపంచె, బనీను, నోట్ల ఎప్పుడూ కాలే బీడీ, పొగాకు చుట్ట. చిన్నప్పుడు వాళ్ళూరు గడీల ఎట్టి జీతం ఉన్నోడాయె, గొడ్లు కాయడం దగ్గర్నించి, అరక దున్నడం దగ్గర్నించి, పలుపు పేనడం ఇట్లా ఆయనకి రాని పనే లేదు. గొడ్లకు వైద్యం కూడా ఆయనకు తెలుసు. 'నువ్వు ఎప్పుడు పుట్టినవ్ అబ్బ' అని అడిగితే 'రజాకర్ల జమానాల గీతలనే జీతం చేస్తుంటినంటడు.' లేకపోతే గత్తకొచ్చినపుడు చిన్న పిల్లగాన్ని అంటడు. ఇది వరస ఒట్టి అనాడి.

రొట్టమాకు రేవుకు మా నాయిన్ని రప్పించడమే కాదు, కుంజరామయ్య జాగాల చిన్న గుడిసె ఏసుకునేట్లు, యాభైరూపాయలు జాగా కోసం ఇచ్చి, పదేండ్లు అయినంత జాగా ఆ ముసలాయనది, యాభై రూపాయలు మనయి మనకు ఎనక్కి యిచ్చేటట్లు బొర్ర రామక్క కుదిర్చి పెట్టింది.

ఆడనే మా అన్న బుట్టిండు. ఆయనెనక మా చచ్చిపోయిన అన్న. ఆ ఎన్క నేను. నా ఎన్క ముగ్గురు ఆడపిల్లలే లేరు. మా నాయనకి ఆడపిల్లలు లేరని దిగులు దిగులేంది. ఇంట్ల ప్రేమలుండవని ఆయన గట్టి నమ్మకం. చస్తే ఏడ్చేటోల్లు ఉండరని, మగ మొద్దులు పంచక పోయేటోల్లేరని, తల్లి తండ్రి కోసం మనసులు తన్లాడేది ఆడపిల్లలేనని వచ్చేటోల్లకు, పోయే

ఊరు బయట వాగు పక్కన జెండా చింత దగ్గర జెండలెత్తి 'మన్నత్' తీర్చేటందుకు మా నాయిన అప్పొసప్పో చేసి చుట్టుపక్కల్ని పిల్చి మేకపోతును కోసి, భోజనాలు పెట్టిన్రోజు మాత్రం మా 'అబ్బ' హీరో.

టోళ్ళకు చెప్పి బాధపడ్తుండేటోడు.

'మగ పిల్లలున్న ఇల్లు, చెరువు కింద వున్న పొలం, 'ఎప్పటికీ సెడదు' అని ఎపుడైనా అంటే, 'అది ఉత్త శాత్రమే'నని కొట్టి పారేసేటోడు.

'నేనూ కొడుకునే- నా తల్లి దండ్రికి తిండి పెడ్తన్నానా- ఆళ్లను చూసుకుంట మా ఊళ్లనే ఉన్నానా, నా లాగే ఈళ్లు గూడా! బొచ్చు ఒచ్చినంక ఈళ్లు పిట్టలాగా ఎగిరిపోతరు. నా లాగే ఈళ్లు గూడా! ఆడపిల్లలయితే తల్లిదండ్రుల మీద తన్లాడతరు. వచ్చి పోతుంటరు ఓ అయ్య చేతిల పెట్టిన కూడా' అని దిగులుగా ఆయన వాదం చెప్పుకునేటోడు.

ఇగ అసలు కథ ఈడనే మొదలైంది. వచ్చేటోళ్ల, పోయేటోళ్ల ముందట గియే ముచ్చట్లు దర్గాలకు పొమ్మని చెప్పేటోళ్లు, కందూర్లు చేయమనేటోళు బంధువులోల్ల ఆడపిల్లని తెచ్చి పెంచుకుంటే ఆడపిల్ల పుడతదని చెప్పేటోళ్ళు, చిన్నోడికి ఆడపిల్లల లంగా, గౌన్లు, జడలు వేస్తే ఆడపిల్ల పుడతాడని సెప్పేటోళ్ల ఇట్ట రకరకాలు.

మా సిన్న తమ్ముడు రంజాన్ చిన్నతనమంత ఆడపిల్ల లెక్కనే పెరిగిండు. వాడిని చూసి ఆ ఇంట వాళ్లంత ఆడపిల్ల పుట్టినంత సంబర పడేటోళ్లం. మా 'అబ్బ' ఇంకెక్కువ.

ఇంతల ఆడ విని, ఆడ విని మిర్యాలగూడెం దగ్గర జాన్‌పాడు సైదులు దగ్గకు జెండా లెత్తితే కోరిన కోర్కెలు తీర్తయని, జెండలెత్తి, మేకపోతును, కొయ్యాలని చెపితే, మా నాయన ఇగ మా సుట్టాలోళ్లని పిలిసి దర్గాకు తీసుకుపోయి మొక్కుకున్నడు. 'మన్నత్' పట్టిండు. ఆడపిల్ల పుడితే నీ పేరే పెడ్తనన్నడు జెండలెత్తుతున్నడు. ఒక్క తీరుగ దర్గ దగ్గర మనిషికి సెప్పినట్టే మనసులో మాట జాన్‌పాడు సైదులుకు సెప్పుకున్నడు.

ఆ ఏడు మా ఇంట్ల ఆడపిల్లే పుట్టింది. మా 'అబ్బ' అంతయింత కాదు పండగ. మా చెల్లికి జాన్‌బీ అని పేరు పెట్టుడేందీ, ఇంట్లో ఊరోల్లని పిల్చి అన్నాలు పెట్టుడేందీ, ఆయన తీరే మారిపోయింది. అప్పట్నించి ఇంట్ల ఏం కొత్త వస్తువు వచ్చినా అది 'బుజ్జిదేనని (జాన్‌బీని అందరం అట్ల పిలిసేటోల్లం) దాని పేరు పెట్టడం పూలు పూసిన, వచ్చేపోయేటోళ్లు చిన్న ఉగ్గు గిన్నె తెచ్చినా, బల్లలు మంచాలు అన్నీ బుజ్జియే అనేటోడు. ఆఖరికి కోడిగుడ్డు పెట్టినా, నెయ్యి జమ అయినా-గిట్ల-ఇగ అన్నీ ఇన్నీ కాదు. మా చెల్లి పుట్టినప్పుడే మా ఇంట్ల ఆవుదూడ పుట్టింది. దానికి 'బుజ్జి దూడ, బుజ్జి పెయ్య, బుజ్జిగిత్త- గిట్ల ప్రతిమాట, ప్రతి వస్తువును బుజ్జిమయం అయిపోయింది.

సంవత్సరం మొదట్లనే మేకపోతును జాన్‌పాడు పేరుమీద వదలడం, ఎండకాలంలో జెండలెత్తడం మా ఇంట్ల సీల్‌సిలగా మారింది. మా 'అబ్బ' జెం డలెత్తడం కోసవేం ఏడాదంతా ఎదురు చూస్తుండేటోడు. ఆయన ఏం ఏం మాట గూడా 'జెండా పండుగ' మాట లేంది ముగిసేది కాదు. మా అబ్బ ఆడ్నించి ఊళ్ల ఎవరికి పిల్లలు పుట్టకపోయినా జాన్‌పాడ్ సైదులుకు మొక్కుమని, జెండలెత్తుమని చెప్పేటోడు. ఆ చుట్టుపక్కల మా నాయన హీరో అయిపోయిండు. జాన్‌పాడ్ పోవాలంటే ఎట్ల పోవల్నో. ఏడ దిగాలో, ఏడ ఎక్కలె ఇడమర్సి వద్దన్న సెప్పేటోడు. జాన్‌పాదల ప్రతి శుక్రవారం అయ్యే 'ఉర్సు' గురించి ఆయన సెప్పితేనే ఇనాలె. ఆ చుట్టుపక్కల మా నాయన హీరో అయిపోయిండు. జాన్‌పాడ్ పోవాలంటే ఎట్ల పోవల్నో, ఏడ దిగాలో, ఏడ ఎక్కలె ఇడమర్సి వద్దన్న సెప్పేటోడు. జాన్‌పాడుల ప్రతి శుక్రవారం అయ్యే 'ఉర్సు' గురించి ఆయన సెప్పితేనె ఇనాలె. ఆ చుట్టుపక్కల ఎవరైన జెండాలెత్తేటప్పుడు మేకపోతు ను 'హలాల్' చేయాల్నంటే మా 'అబ్బ' కత్తితో రెడీ.

ఇంట్ల కిరాయి దుకాణం, మా నాయిన సిన్నగ తాపి పని నుంచి కావిడి బేరంలకి దిగిన ఇంట్ల కటకటగానే గడిసేది. ఊళ్ల కోటయ్య పంతులు వచ్చి మా పిల్లగాండ్లని బడికి లాక్కుపోతే మా నాయన అడ్డం పడేటోడు.

'పంతులూ-మా తాత ముత్తాతలు సదవలె, నేను సదవలె. అయినా నేను బతకడం లేదా- ఈళ్లు సదవంది ఊళ్లేలతరా- ఏదైనా దుకాణం లా జీతానికి పెడితే, ఇంట్ల అందరికీ సాలుద్ది. మా పిల్లగాండ్లని నువ్వొచ్చి చెడగొట్టకు' అని గట్టిగనే వాదం పెట్టుకుండు.

'ఏం సాయిబూ- మీ రెవరు చదూకోక పోవడం వల్లే నువ్ కూలినాలి చేసుకుంటన్నవు. నీ పిల్లల్తో కూలినాలి చేపిస్తవా? ఈళ్ళకు పలకా బలపాలు పొద్దునే బడి బువ్వ నేనే ఏర్పాటు చేస్తా. ఇంక నువ్వేమి మాట్లడకు' అని గట్టిగానే అనేసరికి మా నాయిన మెత్తబడ్డడు. ఆయన ఒంట్లో చాతకానివాడు మాత్రం మా మీద కసి తీర్చుకునేటోడు. చదివి ఊళ్ళేల్తర నా కొడుకుల్లారా' అని.

ఇంట్ల కోళ్లు పెరిగితే అమ్మేటోళ్లం. పాలు అయితే అమ్మేటోళ్లం. బుడుంకాయలు. రెక్కాయలు ఏరకొచ్చి సంతకు పోయి అమ్మేటోళ్లం. చుట్టు పక్కల పొలాలు కోసినంక పరిగేరు కొచ్చి అమ్మేటోళ్లం. అయినా గడిసేది కాదు కటకట.

పిలగాండ్లం ఇంట్లున్న రెండు మూడు గొడ్లకు పొద్దునే గడ్డికోసుకొచ్చేటోళ్ళం. ఎండాకాలం కూలినాలి చేసేటోళ్లం. ఐస్‌క్రీం డబ్బాల్ల తెచ్చి చుట్టుపక్కల ఊళ్లో అమ్మేటోల్లం. దుకాణాలల్ల గమస్తాగిరి చేసేటోళ్లం. అయినా ఇంట్ల కటకట. మా అమ్మ అబ్బ ఇంట్ల రోజూ తిట్టుకోడాలూ, కొట్టుకోడాలూ- 'దీన్తల్లి ఏకైక 'పచ్చి పూతురే'! ఈ మాట మా నాయిన తెగవాడేటోడు దీనర్థం నాయినకే తెలియాలి గింత సేతన్న బర్కతన లేకుండ పోతంది. ఏడ పోతున్నదే అంత. నీ వోళ్లకు తోడి పెడ్తున్నవా లమ్మి' మా అమ్మ మీదిమీదికి ఉరికేటోడు.

నీదో కమయ్ (సంపాదన)! నేను తోడి ంపడం. గంపెడు మంది పిల్లగాళ్లతో సరిచ్చోక రాడమే అయితలేదు. నేనేం ఊర్కే కూసుం టున్నానా? నీ అంత నేను గూడ సేతన్న. నా ప్రాణం పోతంది. నీతో నిఖాయినంత నేను సుఖపడ్డది గూడ లేదు.' మా అమ్మ ముక్కు చీదుకంట అంది.

నాకే ఎదురు సెప్తవే ఛినాల్! నీ ఒంటికి ముళ్లు మొలిచినయె. నిన్ను చూసుకుని నా ఊరొదిలి వచ్చిన నా వొల్లని వదిలిన.

'ఆడనేమో నవాబని- ఏందో ఒదిలొచ్చినవని సెబ్తున్నవా! ఒంటి మీద గుడ్డల్తో వచ్చిన గూడ. మా 'అబ్బ' నన్ను నీకు నిఖా చేసిండు. నా బతుకుల బండ కొట్టిండు. నువ్ తెచ్చిందేంటి. ఈడ పొయ్యిందేంది.'

ఇదీ వరస. ఇగ ముదిరితే దిబదిబా బాదుడు.

పిల్లగాళ్లం తలోదిక్కు పారిపోవడం ఏడ మా మీదికి మల్లదోనని. మా బుజ్జి బితుకు బితుకు మనుకుంట మా 'అబ్బ' దగ్గరికి జేరేది. మా అబ్బ- బుజ్జి దగ్గరకి జేరంగనే కన్నీటి కుండయ్యేటోడు. అంత ఆవేశం చటుక్కున మాయమయ్యేది. బిడ్డ నెత్తుకుని, వాళ్లమ్మకు సెప్పుకున్నట్లు తన గోడునంత వెళ్లబోసేటోడు.

'మాయమ్మ-నేనేం సేతునే. నాకెవరున్నరే ఈడ. అందర్ని వదిలేసి వచ్చిన. గీ కష్టం, జేసి జేసి నాగూళు పడిపోతున్నయి. ఒక్క పూట రికాంగా కూసున్నదున్నదా? వెక్కి వెక్కి పడుకుంట. తనతల్లి సేతులే ఓదార్చదానికి ఉన్నయని తన బిడ్డ దగ్గర బిడ్డడే అయ్యేటోడు.

'కోడిపిల్ల పుట్టిన, కుక్కపిల్ల పుట్టిన, ఇంట్లకు అర సోలెడు గింజలు వచ్చినా గివి బుజ్జవే అంటవు. ఈ ఒక్క ఆడపిల్లకి మంచి బట్టలు కొందమంటే గూడ ఇంట్ల లేదు. దాని పేరు జెప్పడం, అమ్మకదొబ్బడం, గీ సంసారం ఎట్ట ఈత్తమో' అమ్మా అబ్బ ఇద్దరు ఏడ్సుకుంట కూడేటోళ్ళు.

ఊరు బయట వాగు పక్కన జెండా చింత దగ్గర జెండలెత్తి 'మన్నత్' తీర్చేటందుకు మా నాయిన అప్పొసప్పో చేసి చుట్టుపక్కల్ని పిల్చి మేకపోతును కోసి, భోజనాలు పెట్టిన్రోజు మాత్రం మా 'అబ్బ' హీరో. ఆయన జిందగీల పెద్ద కార్యం చేసిన తృప్తి. చుట్టాలకు మా బుజ్జికోసం పేరు పెట్టిన కోడిపిల్లల్ని, దూడ్ని, ఏర్పాటు చేయబోయే భూములు గురించి కథలు కథలుగా మాత్రం ఎప్పుడూ చెప్పడం మానుకోలేదు. ఆయన చెప్పే పద్ధతి ఎవుడైన సరే ఆయన దగ్గర్నే వినాలె. నేర్చుకోవాలె.

చుట్ట పక్కాలు చెవులప్పగించి ఆయన సెప్పేది కథలాగ ఇనేటోళ్లు.

'నీ కూతరది ఎంత అదృష్టమో'

'మగ పిల్లలున్న ఇల్లు, చెరువు కింద వున్న పొలం, 'ఎప్పటికీ సెడదు' అని ఎపుడైనా అంటే, 'అది ఉత్త శాత్రమే'నని కొట్టి పారేసేటోడు.

నీ పిల్లలు సదూకుంటన్నరు. ఐదుగురి తోడ అక్కమ్మ బుట్టింది. గీ అదృష్టం ఎవరికుంటది. ఐదుగురు అన్నలు తలో చెయ్యి వేసినా ఆడపిల్ల అత్తగారింటికి పోతది' అని వాల్లందరి నోట ఇనుకుంట మా 'అబ్బ' ఆకాశాన్ని జయించినంత గర్వంతో, తృప్తితో ఆయన కళ్లల్లో మెరుపు. మా అమ్మ కళ్లల్లగూడ అదే మెరుపు.

పండగయి అందరు పోయినంక మళ్లీ అదే కటకట.

చుట్టుపక్కాలు బుజ్జి అదృష్టం గురించి, మా ఇంటి అదృష్టం గురించి ఒకటే కబుర్లు. ఏం అదృష్టమో నాకైతే అంతు బట్టలె.

రామవరంల బిస్మిల్ల ఖాల (పెద్దమ్మ) వాళ్లది కూరగాయల వ్యాపారం. ఇంటిల్లపాదగీ అదే బేరం. వాళ్లింట్ల పిల్లలు ఎవరు సదువుకు పోలె. వాళ్లకు సదువులు ఎక్కలె. అందరు చిల్లర మల్లర పన్లు చేస్తరు. మా ఖాల చెడిపోయిన కూరగాయల్ని సాయంత్రానికి కుప్పలు పెట్టి అమ్మ, వచ్చిన పైసలు సంచిల దోపుకుంటది. ఆ బిస్మిల్లా ఖాల మా ఖాలూ (పెద్దనాయన) తగూ పెట్టుకున్నప్పు డల్లా అలిగి 'ఈడ నేనుండ, నా సెల్లి 'హూరాబీ' (మా అమ్మ పేరు) దగ్గరకి పోయి బతుకత'నని మా దగ్గరకు వచ్చి మూణ్ణాలుగు నెలలు ఉండేది.

ఆమె వచ్చిందంటే మా ఇంట్ల పండగ- మా పిలగాండ్లకి ఖుషి బిస్లిఖాలా అందర్నీ ముద్దు చేస్తది.

'క్యారి హూరా- నీ అవులాద్ (సంతానం) పడయ్‌ల ముందున్నరే ఎట్టనన్న సదివించాలె'నని మాకు పలకలు, పుస్తకాలు కొనిచ్చేది.

మా బుజ్జికి మొట్టమొదట సిన్నమెత్తు బంగారంతో ముక్కు గుట్టించి, రెండు కొత్త గౌన్లు కొనిచ్చింది. మా ఖాలే.

'క్యాజీ- మహమ్మద్ మియ! నీకు బేటి కావాలనేమో నీ జిందగీ అంత ఎదురు చూస్తిని బిడ్డ పుట్టి, చెట్టుకు, పుట్టకు గూడ దాని పేరే పెడ్తివి. నీ బేటికి ఒక్క గౌను ఐనా కొనియ్యలేక పోతుంటివి. ఇదేమి దరందరా గి పిల్ల పెద్దదైతే ఒక అయ్య సేతుల పెట్టాలె నాయె ఊకెనె చేసుకపోతడా? కూసోబెట్టి మా అబ్బకి ఇడమర్చి సెప్పేది.

ఆ మాటలు ఇన్నంతసేపు ఆయన ముఖం భయం అశక్తత.

'మై క్యా కరూం బాభి. నువ్వు సూస్తనే ఉన్నవు. ఒక గడియైన ఉత్తగ కూసుంటున్నవా! భుజాలు మోసి మోసి కాయలైపోతున్నాయ్. కాల్లు తిరిగి పుండ్లు పోతున్నాయ్. గీ కావిడి మోయలేను. ఇంకేం చేస్త అంతా జాన్‌పాడ్ దయ. అల్లా మియా దయ' అని దిగులు పడుకుంట. ఇగ ఎంత జేసినా బేరంలపై కొచ్చేది లేదు. నా సిన్నతనాన మడికొండ ఎంకయ్య దగ్గర ఎట్టి జీతం చేసినోన్నే అయిలిని. ఏడ్సన గింత చెక్క కౌలుకు తీసుకొని, ఎగసాయం మొదలు పెడతా. నా పిల్లల అదృష్టం ఎట్లున్నదో, మిగిలిన యా భూమి చెక్కగూడ కొనుక్కోవచ్చు. నాలుగు గింజలు గూడ గుమ్ముల దాయొచ్చు. ఇగ బేరం వదిలిపెడత'నని జాన్‌పాడ్ సైదులు దర్గకు మన్నత్ చేసుకుని మా 'అబ్బ' మనసును సుదరాయించుకున్నడు.

గట్లనే ఆ యేడు కౌలుకు ఒక్క ఎకరం తీసికొని బుజ్జావును ఒక కాడికి, దాని దూడని ఒక కాడికి కట్టి సిమాంట కందిపేరు ఏసిండు. ఆ ఏడు కందిపంట మంచిగ పండింది. కౌలుపోను, మంచిగనె మిగిలింది. అట్ల ఇంకో ఏడు ఇంకొంత భూమి కౌలుకు తీసుకుండు. మమ్మల్ని ఒక గడియ నిద్ర పోనీయలేదు. సినసిన్నగా ఎగసాయం లనే స్థిరపడిండు. ఐదుకారలు సంపాయించిండు. ప్రతిఏట జెండలెత్తుడు, చుట్టుపక్కాలకు కథలు కథలుగా సెప్పుడు మా 'అబ్బ' మానలేదు. చుట్టుపక్కాలు మా 'బుజ్జి' అదృష్టం గురించి చెప్పడం గూడ మానుకోలేదు మన్నతులు చేసుకోడం మానలేదు.

(జ్వలిత సంపాదకత్వంలో వెలువడిన "ఖమ్మం కథలు" నుండి...)

దేహం అడుగేస్తుంది

నాకు ' అడుగు ' అంటే
వల్లమాలిన ప్రేమ
అడుగు అడుగు లెక్కకట్టి
సాగిపోవటం
ఓ చైతన్య కారకంగా భావిస్తాను
అడుగు లేకుంటే అభివృద్ధి ఎక్కడ.!?
పాదాల్ని పదిలంగా చూసుకుంటూ
పాదముద్రల్ని నాలో నేను
ఎన్నిసార్లు గుణించు కున్నానో..
బ్రతుకు నేర్పిన పాఠాల్ని
గుణపాఠాల్ని వల్లేవేస్తూ...
అప్పుడప్పుడూ వెనక్కి తిరిగి
చూసుకుంటూనా...
ఎన్నో తొట్రుపాటు అడుగులు
తొందరపాటు అడుగులు దర్శనమిస్తాయి
పిల్లాడిలా తప్పటడుగులు వేయడం
తడబడటం
ఆసరాగా నాన్నో అన్నో నిలబడటం
నన్ను నా అడుగుల్ని
అభిమానించెట్టు చేసింది
నాకు నేను నిలబడెట్టు చేసింది.
నా అడుగులో అడుగేసిన అర్ధాంగి
ఏడడుగుల బంధమై నిల్వటం
ఇప్పుడు లెక్కలేని అడుగుల
అనుబంధమై కూడిపోవటం
ఓ ఆత్మీయత.. ఓ ఆలింగనం
ఓ చుంబనం.. ఓ అంబరం.
గత అడుగుల్ని ఎప్పుడూ మరువలేదు
కొత్త అడుగుల్లో తొట్రుపాటు రానివ్వలేదు
అడుగంటే ఆపద్ధర్మ క్రతువు కాదు
అది నన్ను తీరం చేర్చే రుతువు.
అవును
నాకు అడుగంటే వల్లమాలిన ప్రేమ
ఏ మడుగులో కాలేయ్యకుండా
అడుగు కెప్పుడూ...
మనసులోనే గొడుగు పట్టుకుంటాను
చివరి ప్రయాణంలోనూ
ఆరడుగుల జాగ కోసం
నా దేహం అడుగేస్తుంది...!

–డా. కటుకోర్వుల రమేష్
సెల్:9949083327

ఆమె

ఆమెకు ఆమెనే
సాటి ఆమెకు ఎవరు లేరు పోటీ
వంటింటి సామ్రాజ్యానికి
ఆమెనే మహారాణి
ఇంటిల్లి పాదికి ఆమెనే యజమాని
అందాల పోటీలో ఓటమి ఎరుగని
యువరాణి
కీర్తి కిరీటాన్ని కైవసం చేసుకునే విజయ
వీరనారిమణి
వినీలకాశంలో విహరించే ఆమె
అంతరిక్షంలోని వ్యోమోగామి
ఆంక్షల సరిహద్దులను
చేరిపేసే మహిళా శిరోమణి
ఉద్యోగ బాధ్యతలో ఆమెనే మేటి
సక్రమమైన విధినిర్వహణలో ఆమెకు
ఎవరు లేరు ధీటి
మహిళా లోకంలో నిత్యం వెలిగేటి
ఆమెనే మెరిసేటి తార
భావి తరాలకు బాసటగా నిలిచి
నడిపించే ఆమెనే ధ్రువతార
మనం అనుకున్నట్టు ఆమె ఇప్పుడు
ఒంటరిమహిళ కాదు
తనకు తానుగా నిలదొక్కుకొని
నిలబడిన స్త్రీ శక్తిగా
పిలవబడే పాలపుంత!!

– ఎస్.జవేరియా
9849931255

శర్మగారి సూక్తిముక్తావళి

పుస్తక సమీక్ష

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వం పై ఆధారపడి ఉంటుంది. మానవ వనరుల్లో సగ భాగమైన మహిళలకు ప్రాధాన్య మిస్తున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి.

స్త్రీ , పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా, సాంస్కృతికంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు.

ప్రపంచ ఆర్థిక ఫోరం లింగ సమానత్వ సూచీ భారత దేశం

ప్రపంచ ఆర్థిక ఫోరం 2022 నివేదిక ప్రకారం ప్రపంచం లోని లింగ సమానత్వ సూచీలో భారత దేశం 146 దేశాల్లో 135 వ స్థానంలో నిలిచింది. స్త్రీ 'పురుష సమానత్వం కోసం నాలుగు ప్రధాన అంశాలు తీసుకొని అంచనా వేశారు 1) ఆర్థిక బాగస్వామ్యంలో143 వ స్థానం 2)రాజకీయ సాధికారిత అధికారం లో 48వ స్థానం 3)విద్యాభ్యాసంలో 107 వ స్థానం నిలిచిన భారత దేశం 4)వైద్య రంగములో అట్టడుగు 146వ స్థానములో వుంది. సమానత్వ సూచిలో 135. వస్థానములో ఉన్న మనదేశం కంటే కేవలం 11 దేశాల మాత్రమే మన కంటె వెనుక బడి ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ , నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ, పురుష సమానత్వంలో మనకంటే ముందు ఉన్నాయి.

లోకసభ మహిళా సభ్యులు

మన దేశంలో లోసభలో 543 పార్లమెంట్ సభ్యులు ఉంటే మహిళా సభ్యులు లోకసభలో81 మంది రాజ్యసభ లో 29మంది మహిళాఎంపిలు వున్నారు . మొత్తం మహిళా సభ్యులు14.9 శాతం మాత్రమే వున్నారు. మొదటి లోకసభలో మహిళా ఎం.పి ల సంఖ్య 22 కాగా ప్రస్తుత లోకసభలో మహిళా ఎంపి లసంఖ్య 81మాత్రమే వుంది.

మాటలకే పరిమితమైన మహిళా సాధికారిత

అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారితను మాటలకే పరిమితం చేశాయి . శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలతో మహిళా ప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు.

శాసన నిర్మాణం స్త్రీల భాగస్వామ్యం

శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగా వుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా ఎం.పిల వాటా 15 శాతంలోపే వుంది . ప్రస్తుత లోకసభలో 81 మంది రాజ్య సభలో 29 మంది మహిళా ఎంపి లున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు సంఖ్య 8 శాతం లోపే వుంది. తెలంగాణ ఏర్పడిన తొలి కేబినెట్లో ఒక్క మహిళా మంత్రి లేరు. ప్రస్తుత ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు.ఇటీవల గుజరాత్' హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఇదే కథ పునరావృతమైంది.

మహిళా రిజర్వేషన్స్ బిల్లు

మరో సారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది .తాజా పరిణామాలు చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహిళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీసాయి.

న్యాయ శాఖ మంత్రి లోకసభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశాయి. 'ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం' అనే నినాదం నినాదంగానే మిగిలిపోయింది. స్త్రీలు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందడం లేదు.అన్ని రంగాలలో స్త్రీ పురుష వివక్ష రాజ్యమేలుతుంది.

చట్ట సభల్లో మహిళా బిల్లు అనవస జాప్యం

జనాభాలో సగ భాగం వున్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీల నేతలు మీన మేషాలు లెక్కిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒక సారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కదన్నభావన మహిళా బిల్లు ఆమోదం గాకుండా అడ్డు పడు తుంది.1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు .అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010 లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోకసభ కాల పరిమితి తీరిపోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు.ఇటీవల కాలములో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ, పురుషులకు సమన్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేయడం గమనార్హం.

రాజకీయ పార్టీలు మహిళలకు టికెట్ల కేటాయింపులో ధంద్వ వైఖరి

మహిళా సాధికారిత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య 'బాలికలకు ఉచితంగా సైకిల్లు ఇవ్వడం కంప్యూటర్, లాప్టాప్ లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీ పడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనత ను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం.

మహిళకు అందని ప్రజాస్వామిక న్యాయం

రాజ్యాధి కారంలో మహిళలకు సమాన వాటా పొందక రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమైన ప్రజాస్వామిక న్యాయం మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి అందని ద్రాక్ష అయ్యింది.

మహిళలు ఓటుబ్యాంకు

అధికార పార్టీ, ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మహిళలను, బి.సిలను "వోటు బ్యాంకుగా" వాడుకుంటున్నారు. పార్టీలు టికెట్ల కేటాయింపులో అదికార పంపిణీలో మగవాళ్ళకె పెద్దపీట వేస్తున్నాయి..

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం" రాలైనప్పటికి అమృతోత్సవాలు జరుపుతున్నప్పటికి దేశ జనాభాలో సగబాగమున్న మహిళలకు శాసన నిర్మాణంలో అతి తక్కువ స్థానం ఇవ్వడం. సమంజసం కాదు తక్కువ సంఖ్యలో వున్న వారు అధికారాన్ని చెలాయిస్తూ. అధిక సంఖ్యాకులైన మహిళలు మరియు వెనుకబడిన వర్గాల వారు రాజ్యా ధికారానికి దూరంగా ఉండడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని సామాజిక 'పాలన 'రాజనీతి వేత్తలు :న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ దేశాలు మహిళా ప్రాతినిధ్యం

2022 లెక్కల ప్రకారం. అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి, దక్షిణాన వుండే సబ్ సహారా, ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలు ఎం.పి.లుగా వున్నారు. నేపాల్లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం

"స్త్రీలు అన్ని రంగాలలో సాధికారిత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది"

భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది.మన దేశంలో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎం.పిలు వున్నారు..

ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు. 2016 జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించు కున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు.

మహిళా సాధికారత సాధనకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు

ప్రభుత్వం రాజకీయ రంగములో మహిళలను ప్రోత్సహించాలి. అందుకు అనువైన పాలన సామాజిక వాతావరణాన్ని కల్పించాలి.

ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి. మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ఎన్నికల వ్యయం తక్కువ వుంటుంది. సమాజములో సగ భాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వార మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరుతుంది. మహిళలు ప్రజా ప్రతినిధులగా ఎన్నికైతే నేర రహిత రాజకీయాలు అవినీతి రహిత పాలనను అందించ వచ్చు.

రాజ్యాంగంలో పొందుపరచిన స్త్రీ, పురుష సమానత్వం అందరికీ సమాన అవకాశాలు కల్పించబడి సామాజిక, ఆర్థిక, రాజకీయ పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది.

ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు

రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో ఖచ్చితమైన శాతాన్ని రిజర్వ్ చేస్తేనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది. ఈ దిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి.

పార్టీలు మహిళలకు సముచిత స్థానం

అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో వారి జనాభా దామాషా ప్రకారం టికెట్టు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి.పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రభుత్వం మహిళా సాధికారిత

కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల మంత్రివర్గములో మహిళలకు స్థానం ఇవ్వాలి . నీతి ఆయోగ్ లాంటి ఉన్నత స్థాయి సంస్థల్లో రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి.లింగ వివక్షత, స్త్రీ పురుషుల ఉపాధి, ఉద్యోగ కల్పనలో వున్న అసమానతలు లింగ వివక్షత రూపుమాపాలి.

మహిళా సాధికారిత సాధనకు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచారాలను అరికట్టాలి.

స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి.

ప్రజా జీవితంలో రాజకీయ ఆర్థిక సామాజిక నిర్ణయాలలో శాసన నిర్మాణములో మహిళలకు క్రియా శీల ప్రాతినిధ్యం కల్పించాలి. స్త్రీలకు పురుషులతో పాటునాయకత్వానికి సమాన అవకాశాలు కల్పించాలి. మహిళా సాధికారిత అనేది కేవలం లింగ సమానత్వానికి సంబంధించిన అంశమే కాదు.ఇది సామాజిక పురోగతికి కీలకం.

మహిళా సాధికారిత ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గి సుస్తిరాభి వృద్ధి తో కాలుష్య రహిత పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుంది.

మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. పాలనా సంస్థల్లో సహకార ఉద్యమంలో పౌర ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండ మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి. ప్రభుత్వం

స్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్నికల్లో1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన చట్టాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి. రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో టికెట్లు ఇవ్వడానికి పార్టీల పరంగా విధి 'విధానాలు 'నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకోవాలి. రాజకీయ పార్టీలు అనుబంధ విభాగాలలో పార్టీల రాష్ట్ర 'జిల్లా స్థాయి ఆఫీస్ భేరెర్లలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి.

మహిళా చైతన్యమే శ్రీరామరక్ష

మహిళా సంఘాలు స్వశక్తి మహిళా గ్రూపులు ద్వాక్రా మహిళలు ప్రతి గ్రామ పంచాయితీ స్థాయిలో వున్న తల్లుల సంరక్షణ సంఘాలు పొదుపు సంఘాల ప్రతి నెల జరిగే సమావేశాల్లో మహిళా సాధికారిత సాధన మహిళల రాజకీయాల పట్ల చర్చించి అవగాహన పెంచుకోవాలి.

ప్రతి గ్రామంలో మహిళల చేత మద్యపాన నిషేధ కమిటీలు ఏర్పాటు చేసి మద్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలను చైతన్య పరచాలి.మహిళా లోక చైతన్యమే మహిళకు శ్రీరామరక్ష.

మహిళలు వివక్ష

మహిళలను కించ పరిచే అన్ని రకాల వివక్షలను రూపు మాపాలి. స్త్రీలను చిన్న చూపు చూసే సమాజ పరిస్థితులు మారాలి. మహిళల పట్ల గౌరవం పెరగాలి.మహిళల పట్ల పురుషుల ఆలోచన వైఖరిలో మార్పు రావాలి.

మహిళా మానవ నిర్మాత

మహిళా మానవ నిర్మాత అనే స్పృహ పెరగాలి. లింగ సమానత్వం సమాన వేతన చట్టం, గృహహింస చట్టం, వుమెన్ ట్రాఫికింగ్, చట్టం అత్యాచారాల నిరోధ చట్టం' బాల్యవివాహాల నిషేధ చట్టం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన హిందూకొడ్ బిల్లును అమలు చేయాలి. మహిళలపై అత్యాచారాలు 'ఆసిడ్ 'దాడులు అరికట్టాలి. దిశా,నిర్భయ చట్టం అమలుకు ఫాస్ట్ ట్రాక్కోర్టులు ఏర్పాటు చెయ్యాలి. పోలీస్ సేషన్లో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళ సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి.

జాతీయ, రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తితో కూడుకున్న మహిళా కమిషన్స్ ఏర్పాటు చేసి మహిళకు సత్వర న్యాయం జరిగే వ్యవస్థను బలోపేతం చెయ్యాలి.

జాతీయ మహిళా విధానం 2001 ను అమలు చెయ్యాలి. ఆడ, మగ అనే విచక్షణ పాటించకుండా స్త్రీ పురుషులు ఇద్దరు సమాజ ప్రగతి రథానికి చక్రాలలాంటి వారని సమాజం భావించాలి. సాంప్రదాయకంగా మహిళలు ఇంటికి ఇంటి వ్యవహారాలకు పరిమితం కావాలన్న భావన కుటుంబాలు విడనాడాలి. స్త్రీ పురుష సమానత్వం సమాన అవకాశాల కల్పన కుటుంభం నుండే ప్రారంభం కావాలి. నూతన విద్యా విధానంలో లింగ వివక్షత స్త్రీ , పురుష, సమానత్వం సమాన అవకాశాల మీద పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టి విద్యార్థి దశలోనే లింగ సమానత్వ సాధనకు ఉపకరించే విద్యా పాలన సంస్కరణలు అమలు చెయ్యాలి.

మహిళా విద్యను ప్రోత్సహించాలి

మహిళా సమస్యలు అభివృధి సంక్షేమం మీద సామాజిక ఆర్థిక పాలనా వేత్తల చేత అధ్యయనం పరిశోధన జరగాలి. ప్రభుత్వం యూనివర్సిటీలలో వుమెన్ స్టడీస్ద రీసెర్చ్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి పరిశోధనకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

మహిళలు ఉపాధి శిక్షణ

మహిళలకు వృత్తి ఉపాదుల్లో పెద్ద ఎత్తున శిక్షణ ఇవ్వాలి. ఆర్థిక కార్యక్రమాల్లో వారు పాలు పంచుకునేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి. ప్రభుత్వాలుమహిళా అభివృద్ధికి సంక్షేమానికి చిత్త శుద్ధితో పాటుపడాలి.

మహిళలు పరిశ్రమలతో అనుసంధానం

మహిళా కార్మికులను స్థానిక పరిశ్రమలతో అనుసంధా నించి శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

దేశములో ఆహార శుద్ధి రంగంలో ఆధనిక నూతన సాంకేతికతను అందించి మహిళా రైతులతో ఆహార శుద్ధి పరిశ్రమలను కేంద్రాలను నిర్వహించే కార్యాచరణ ప్రణాళికలను ప్రభుత్వం అమలు చేయాలి. మహిళలను ఉపాధి అవకాశాలు సృష్టించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి కావలసిన వాతావరణం సృష్టించాలి.

మహిళలు పథకాలు

సాక్షరత భారత్ 'జన శిక్ష సంస్థాన్ స్వాధార్ యోజన స్త్రీ శక్తి పురస్కార్ యోజన భేటీ భచావో భేటీ పడావో లాంటి విద్యాభివృద్ధి పథకాలు ఆరోగ్యం తాగునీరు ఆర్థిక స్వావలంబన, లింగ సమానత్వం మహిళా సాధికారతకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.

సమర్థత 'నైపుణ్యాలతో స్త్రీ పురుషుల మధ్య విచక్షణను కట్టడి చేయాలి. మహిళా రాజకీయ ప్రాతినిధ్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చెయ్యాలి.

మహిళలు చైతన్య సదస్సులు

ప్రభుత్వం ప్రసార సమాచార శాఖ మహిళా హక్కులు మహిళా చట్టాల మీద మహిళా సంఘాలకు శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.

న్యాయ సాధికారిత సంస్థ అధ్వర్యంలో మహిళల రాజ్యాంగ హక్కుల రక్షణ సివిల్, క్రిమినల్ హక్కుల రక్షణకు, భద్రతకు ఉచిత న్యాయ సేవలు అందించి మహిళకు సామాజిక న్యాయం సమకూర్చాలి. షీ టీములు, సఖీ సెంటర్స్. మహిళా హక్కులపై అవగాహన కల్పించాలి.

మహిళలు విజయాలు

చరిత్రలో ప్రసిద్ధి చెందిన మహిళల జీవిత చరిత్రలు వారు సాధించిన విజయాల గురించి పాఠశాల కళాశాల విద్యార్థులకు వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేసి మహిళా శక్తి సామర్థ్యాలను సమాజానికి చాటాలి.

మీడియా స్త్రీల ప్రతిష్ట

మీడియా, సినిమా, పత్రిక ప్రసార మాధ్యమాలు మహిళ లను కించ పరిచేలా దృశ్యాలను చిత్రీకరించవద్దు. మహిళా విలువలను తక్కువ చేసి చూపించే నాటికలు నాటకాలు సీరియళ్లు నిషేధించాలి.

మహిళా సంక్షేమమే ధ్యేయంగా స్త్రీ జాతి ప్రతిష్టను కాపాడుకోవడంలో ప్రభుత్వం పౌరసమాజం మహిళా సంఘాలు గురుతర బాధ్యత పోషించాలి. అధికార పార్టీలు తమ గెలుపులో సగ భాగమైన స్త్రీ ల రుణం తీర్చుకోవడానికి ఆరోగ్యం విద్య, వైద్యం ఉపాధి, శిక్షణ తదితర రంగాలలో దీర్ఘకాలిక ప్రణాళికలతో మహిళా సాధికారిత ను సాధించే పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చెయ్యాలి.

చట్టాలు విశ్వసనీయత

కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలు హక్కులు తమ రక్షణకు ఉపయోగ పడతాయని విశ్వాసం స్త్రీలకు కలిపించాలి. మహిళలకు విద్య, వైద్యం పోషకాహారం అన్ని రంగాలలో సరైన న్యాయం కల్పించాలి. మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్స్ ఉపయోగపడతాయి. మానవీయ కోణంలో లింగ సమానత్వం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక మహిళాభివృది వ్యూహాలను రూపొందించింది అమలు చేయాలి.మహిళాభివృద్ధే మానవాభి వృద్ధి లక్ష్యంగా మహిళా హక్కులు మానవ హక్కుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం సమగ్ర మహిళా వికాసానికి దోహద పడే కార్యాచరణతో మహిళా సాధికరితక సాధనకు అసంగటిత రంగంలో పనిచేసే స్త్రీల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

(మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా)

-నేదునూరి కనకయ్య
9440245771

స్త్రీ మూర్తి

ఆమె ఒక స్త్రీ మూర్తి
స్త్రీలందరికీ స్ఫూర్తి
ఇంటిని దిద్దిన ఇల్లాలు
పెనిమిటికీ ప్రియురాలు
సంతానాన్ని తీర్చిదిద్దే తల్లి
కరుణతో కాపాడే కల్పవల్లి
గుడిలో దేవతకు మరో రూపం
గృహంలో ఆనందం పంచే
స్త్రీ స్వరూపం...
సమాజ సేవకు శ్రీ కారమే ఆమె
శిల్పి చెక్కిన పరోపకార శిల్పమే
స్వార్థం ఎరుగని ఆదర్శమూర్తి
సంఘాన్ని ముందుకునడిపించే
హృదయ ఆర్తి
ప్రగతికి ఆమె ఉజ్వల కీర్తి
స్త్రీని మించిన అద్భుతం లేదు భువిలో
సర్వకాల సర్వావస్థలందును
తన కుటుంబ అవసరాలను చూస్తూ
అందరికీ సేవలను అందిస్తూ
వారి హృదయాలలో
సుస్థిర స్థానాన్ని సంపాదించిన
గృహిణి మాతృమూర్తి సమాజ సేవిక
ఇన్ని పాత్రలు పోషిస్తున్న మహిళామణి
జాతి ఔన్నత్యానికి శిరోమణి...
సంస్కృతి సంప్రదాయాల విరి బోణి.....
స్వార్థపూరిత సమాజంలో
నిస్వార్థ సేవకురాలు
పేరు ప్రఖ్యాతలకు ఆశపడని
పవిత్రురాలు
ఏమిచ్చినా తీరని రుణం ఆమెది
సేవా తత్పరత కు జోహార్లు అర్పించే
విశాల హృదయం ఆమెది..
స్త్రీ భారతదేశ కీర్తి పతాకం....

-శ్రీమతి సత్యవీణ మొండ్రేటి
9490239581

స్త్రీ మూర్తులకి అక్షర నీరాజనం

ఆలివున్న ఇండ్లుఆనందలోగిలి
చంటిబిడ్డనిచ్చిచక్కబెట్టు
ఆలివిలువనెరిగిఆదరించాలిరా
విమల వాక్కు నేర్చి వెలుగమీరు.

అబలనంటునీవుఅదిరిపడినగాని
అల్పులంతజేరియేడిపించు
ఆదిశక్తిననియుయాదించుకోతల్లి
విమలవాక్కునేర్చివెలుగమీరు.

ఆడపిల్లజన్మ అందర్కిఇష్టమౌ
పాపవలదుఅనినవసుధనేడ్చు
ఆడపిల్ల సంఘమమ్మేనుచూడరా
విమలవాక్కునేర్చి వెలుగమీరు.

కష్టబాధలందుకలవరపడకను
పరమసాధ్విజేయుపతులసేవ
ఆలితోడుఉన్న అన్నింటజయములే
విమలవాక్కునేర్చివెలుగమీరు.

కన్నుమిన్నుకననికామపిశాచులు
అబలకూల్చవచ్చుఅసురవారు
అతివకంటనీరుఅవనికిశాపమున్
విమలవాక్కునేర్చివెలుగమీరు

అవనియందువెలసిఆయువుపోసియు
సుతులభవితదిద్దుసుగుణశీలి
అమ్మలేనిజన్మ అంధకారంబేను
విమల వాక్కు నేర్చి వెలుగమీరు

మూఢచారలన్నిమూలకునెట్టియు
తారతమ్యములనుదాటివేసి
అతివ ఎదిగెనంట అవనుద్దరింపగన్
విమల వాక్కు నేర్చి వెలుగమీరు

అబలనంటునీవుఅలుసుమాటాడినన్
అమ్మవలెనునిన్నుఆదరించు
అబలకాదువారుఅవతారమూర్తిరా
విమల వాక్కు నేర్చి వెలుగమీరు

- డి.అమీర్
9642480702

నేటి మహిళ

అబల... మహిళకు మరో పర్యాయపదం బలహీనురాలని
కాదు సుమా దానర్థం!
అ... అచంచలమైన ఆత్మవిశ్వాసం ఆమె ఆభరణం
బ... బహుముఖ ప్రజ్ఞాశీలత్వం ఆమె సొంతం
ల... లలిత లావణ్యాలు ఆమెకు దేవుడిచ్చిన వరం
కూతురిగా, కోడలిగా, భార్యగా, చెల్లిగా, తల్లిగా, సఖిగా,
ఉద్యోగిగా, బాధ్యత ఎరిగిన మహిళగా
ప్రతినిత్యం చేస్తుంది అష్టావధానం
ఆమె అలుపే ఎరుగని హిమావన్నగం!
ఎన్ని ఒడిదుడుకులకైనా తొణకదు మహిళ
ఆమె ఎంతటి సమస్యనయినా పరిష్కరించే మంగళ!
కుటుంబ శకటాన్ని నడుపుతుంది
ఆత్మీయంగా అంతరిక్ష శకటాన్నీ నడపగలదు అవలీలగా!
అన్ని రంగాల్లో దూసుకు వెళుతుంది
వేగంగా పురుషుల కన్న మిన్నగా
వెలుగుతోంది ధృవతారగా!
ఆనాడు సమాన హక్కులకై చేసిన
పోరాట ఫలితం రూపుదిద్దుకుంది
అంతర్జాతీయ మహిళా దినోత్సవం
నేడు మహిళ సాధించిన విజయాలకు
చిహ్నంగా జరుపుకుందాం
మహిళా దినోత్సవాన్ని గర్వంగా

-లలితా వర్మ
9949672671

గింజుకుంటున్న అస్తిత్వం

దిక్కులు చూసిన జీవితం
చుక్కలు చూపిన రాక్షసం
ముక్కలుగా జారిన హృదయం
తక్కెడలో తూగని సమానత్వం.
ఒక్కో అడుగుకు ఒక పోరాటం
అయినా ఏదో సాధించాలన్న ఆరాటం
నాటికి నేటికీ మధ్య నలిగే సహనం
నిజం లాంటి
అబద్ధానికి తొడిగే కిరీటం.
పాత కథల్లోనే కొత్తదనం
శైలి మారినా అదే పిస్తు సారం
తరాల ప్రక్రియ పునః నిర్మాణం.
సాధికారత ముసుగులో
ముసుగుతున్న అవమానం.
తరాలుగా జరుగుతున్న అంతర్మథనం
రాతను మార్చాలన్న వెర్రిప్రయత్నం
వేష భాషల్లోనే మిగిలిన ఆధునికత్వం.
దేశమాతకు
ఇంకా దొరకని స్వాతంత్రం.
పెద్ద పెద్ద మాటలకే పరిమితం
చేతల్లో ఎక్కడ దొరకని ప్రాధాన్యం
నేటికీ గింజుకుంటున్న అస్తిత్వం
ఇదే కదా ఆమె అసలు
బతుకు చిత్రం.

-షేక్. నసీమాబేగం
9603567011

గౌరవిస్తే.... రెట్టింపుగా..

ఏది ఏమైనా ఇది మహిళల యుగం. నిజమే ఆకాశంలో సగం.. అన్నింటా మేము...అని నిరూపించుకుంటున్న తరుణ మిది. 'యత్రనార్యస్తు పూజ్యంతు, రమంతే తత్ర దేవత:'అన్న ఆర్యోక్తి..క్షణక్షణం మనము వేలుకొలువుతుంది. ఎందుకు మహిళలు పూజించబడాలి! అక్కడే దేవతలు ఎందుకు సంచరించాలి? అయితే మేము మనుషులం కామా? వాళ్లకి ఎందుకు ఈ ప్రత్యేకత? నే ప్రశ్న ఉద్భవించిన ప్రతిసారి యుగాల చరితలు కళ్ళ ముందు కదలాడుతాయి. సృష్టికి మూలం

మనిషికి మనిషిగా ఎప్పటికీ గుర్తింపబడరా! ఏదో రకమైన ఆధిపత్యాలు ఉండవలసిందేనా!

స్త్రీ అంటే కేవలం జన్మనివ్వ డానికే కాదు. కానే కాదు. ఇక్కడ సంతానమే కాదు. ఇక అత్యంత శక్తివంతమైన భావం. కర్మయోగ సిద్ధాంతాలను వేదవేదాంతాలను కన్న మన భూమి మాత్రమే నమ్మే భావన కాదు! సకలజగాలు నమ్మేది ఒక్కటే ..అమ్మలగన్న అమ్మ ఆ మహాశక్తి. ఆమె సృష్టి, ఆమె సకలం. అమ్మ నుండి ఉద్భవించినవే ఈ చరాచర జగత్తు. అట్టి భావనతో గమనిస్తే పల్లె నుండి పట్నం, గల్లి నుండి ఢిల్లీ ..భూగోళం ఏ అంచును చూసినా, ప్రకృతి పరవశం పురుషుని ఉల్లాసం. తరతరాల సకల జీవుల ఉద్భవం. ఒకరి కోసం ఒకరు.. ఒకరితో ఒకరు ఇద్దరు ఒక్కరుగా నిలవడం మమతాను రాగాల సంకేతం. అయినా పుత్తు మొలకెత్తాలి. భూమి జన్మమే కాదు, సకలవుతుంది. అందుకే మహా శక్తిగా పూజింపబడుతుంది. సృజనతోనే సకలం. మరి సృజనకు సృష్టికి నాటికీ నేటికీ రేపటికి మూలం ఎవరు! ఈ ప్రశ్న మళ్లీ మళ్లీ మనను నిలదీస్తూనే ఉంది .యోగులు తాత్వికులు సిద్ధాంతకర్తలు రచయితలు వారి వారి యోచనను ఉపయోగిస్తూ ఎన్నో అంశాలను అందరి దృష్టికి తెస్తూనే ఉన్నారు. ఇది ఒక కోణం. అయితే ఈనాటి సామాజికవేత్తలుగా మనం ఆలోచించవలసినవి ఎన్నో ఉన్నాయి.. పరిశీలిద్దాం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1083వ రోజు 'పర్కింగ్ ఉమన్' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'పర్కింగ్ ఉమన్' అనే అంశంపై పచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా సమర్పిస్తున్నాం.
-సంపాదకులు

ఏకాంశ కవిత్వం
నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు
9441046839

చక్రభ్రమణం

వంటింట్లో చప్పుళ్లు
కోళ్ల మెలకువకు
నేపథ్య సంగీతమవుతాయి
సూర్యుడికి
సుప్రభాతం పలికే
మధురస్వరాలవుతాయి.
గుమ్మం తలుపు తీసే చేతులు
పేపరు బాయ్ కీ పాలబ్బాయికీ
స్పందన తెలుపుతాయి
గ్యాస్ స్టవ్ వెలిగించిన చప్పుడుతో
పాలు పొయ్యి మీదకు
బుద్ధిగా చేరిపోతాయి
పాల పొంగు ధ్వనితో పాటు
గడియారం ముల్లుతో
ఆమె గుండె చేస్తున్న పోటీ చప్పుళ్లు
అతని చెవులకు చేరి
మేల్కొలుపు పాటల్లా మారిపోతాయి.
పిల్లలకు పాలు
ఆయనకు చాయ్
తనకు కాఫీ
గొంతులోకి జారీ జారగానే
టిఫిన్ల సమస్లు విడుదలవుతాయి
అందరి ఇష్టాలు, అనిష్టాలు
టిఫిన్లు గానో
లంచ్ రూపంలోనో
నోట్లోకో
బ్యాగ్ లోకో
చేరిపోతాయి
కాలంతో ఆమె పరుగుపందెం
చిన్నోడి స్కూల్ ఆటో
పెద్దోడి కాలేజీ వ్యాన్
ఆయన బుర్రుమని
స్టార్ట్ చేసిన ద్విచక్ర వాహనం
రోసులో వెనుకబడి
ఆమే ఆ రోజుకి గెలుస్తుంది
మెడళ్లు
ప్రైజులు
మెడపైకో
చేతుల్లోకో
చేరవు
పరుగుపందెం అప్పుడే పూర్తవలేదు
అంతం కాదది
మరో అధ్యాయానికి ప్రారంభం
ఒంటికి చక్రాలు బిగించుకున్న ఆమె
ఆఫీసుకి పయనం
"బాక్స్ పెట్టుకున్నావా?"
"ఫోన్ పట్టుకున్నావా?"
"డబ్బులు పర్సులో కుక్కుకున్నావా?"
ప్రశ్నలు తనవే
జవాబు చెప్పే మనిషీ తనే
పరుగో
నడకో
మూడో కంటికి తెలియదు
ఆ రెండు కళ్లకీ
గడియారం తప్ప మరేదీ కానరాదు
కొన్ని చూపులు
ఆమె అడుగులనోసారి
ఆఫీసులో వేలాడుతున్న
గడియారాన్నోసారి
తేరిపార చూస్తాయి
ఆలస్యానికి సంజాయిషీని
వారి చూపులే అడుగుతాయి.
ఒక్క మీటతో
ప్రపంచాన్ని చూపించే కంప్యూటర్
ఆ చేతి మహిమకు లొంగిపోతుంది
సుతారంగా చేయి పడగానే
కీ బోర్డుకు మాటలొచ్చేస్తాయి
మానిటర్ కు మాటలప్పజెప్పే
కీ బోర్డు
ప్రింటర్ తో రుచి చూపిస్తుంది
ఫైళ్లలో ఒదిగిపోయే కాగితాలు
బాసు టేబులు పైకి
నిశ్శబ్దంగా చేరిపోతాయి
మధ్యలో చిన్న బాసుల చిర్రుబుర్రులు
చివర్లో పెద్ద బాసుల దిద్దుబాట్లు
కీ బోర్డుకు కంపోజిషన్ ను
శిక్షగా బదలాయిస్తాయి
అలవాటైన ప్రాణం
టేకిటీజీ అని చెప్తుంటే
గడియారం సమయాన్ని
గుర్తు చేస్తుంది
వడివడిగా బయటపడ్డ ఆమెకు
ఇంటి అవసరాలు
స్పీడ్ బ్రేకర్లవుతాయి.
ఇంటిపని
ఆఫీసు పని
ప్రయాణాలు
ప్రమాణాలు
వంట
భోజనం
చక్రభ్రమణంలో ఆమె డైరీలో
మరో రోజు
భారంగా గడిచిపోతుంది.
-డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు

మట్టిబిడ్డ

ఆమె సత్తెకాలపు మనిషే కావచ్చు
కాని
నిరంతర శ్రమజీవి
ఆమె చేతుల మీదుగా
ఎన్ని పురుళ్లు పోసుకున్నాయో
ఆయిటి పూనిందనగానే
మేఘాలు
ఒక వైపుగా పరిగెడుతుంటే
ఆశగా వాటికేసి చూస్తూ
తన గాజు కండ్లల్లో
ఆనందాన్ని పూయిస్తుంది..
ఆలోచనల నావపై పయనిస్తూనే
నాదేముంది
నేను నిమిత్తమాత్రురాలినంటుంది.
ఆమె వయసు
ఆమెకే సరిగా తెలియదు కానీ
అనుభవపు పాఠాలెన్నో చెపుతుంది
శరీరంపై తేలిన
లెక్కలేనన్ని ముడతలు
వానజల్లుల్లో తడిసి
ఎండకు ఎండి
చలికి తట్టుకొని రాటు తేలాయి
అయినా
ఎప్పటినుంచో వీస్తున్న
తుప్పు పట్టిన అణగదొక్కేవాదాన్ని
అసహ్యించుకుంటూనే
పోరాడే హక్కు పంచన
చేరిపోయిందిప్పుడు
ఆమె వెనకటి తరమే అయినా
వరదలాంటి తన ఆలోచనలు
ఈ తరం వారికి అవసరమవుతాయి..
ఈ మాటనెందుకు అంటున్నానంటే
నిరంతరం బురదతో మమేకమై
బువ్వ పుట్టకను దగ్గర్నుండి చూస్తూ
మట్టి వాసనను ఆస్వాదిస్తూ
మారుతున్న కాలం తనకు పట్టదంటూ
ఎప్పటికప్పుడు
నవవసంతాలని ఆహ్వానించే అవ్వ
పల్లెల్లో మెరిసే పసిడి కొమ్మ.
ఆమె నిరంతర శ్రమజీవి
ఆమె చేతుల మీదుగా
ఎన్ని పంటలు పురుళ్లు పోసుకున్నాయో
ప్రేమగా ఆ మట్టి ముద్దల్ని
హగ్ చేసుకుంటుంది..
చేతివేళ్లతో మెల్లగా నిమురుతూ
ఎవరికీ పంచని ప్రేమను పంచి
తన సర్వస్వం
ఆ మట్టే అంటుంది...
తీయటి పండును చూసి
పోసి నోటితో చిలకనవ్వులు నవ్వుతూ
పచ్చటి పైర్ల వెంట పరుగులు పెడుతూ
తన హృదయ స్పందనను వినమంటూ
గాలికి కబురు పెడుతుంది..
తానెప్పుడు ఏకాకిని కాదంటూ
తన వారసత్వ పనికి
కంటికి రెప్పవు కావాలంటుంది
నడి రాతిరి కాగానే
పిల్లకాలువలో పడ్డ చంద్రుడు
ఆకాశాన్ని వదిలేసి
కొత్తగా ఈత నేర్చిన చేప పిల్లల్ని
దగ్గర్నుండి చూడడానికి వచ్చాడంటూ
సంబరపడిపోతూ
ఆ కాలువ గట్లపైన సేదదీరిన
అనుభవాల
జ్ఞాపకాలను నెమరేసుకుంటూ
ముచ్చటపడే
ఆ మట్టిబిడ్డనే
అసలైన వర్కింగ్ ఉమన్.
- శ్రీలతరమేశ్ గోస్కుల

సవ్య సాచి

వుమన్ ఎపుడూ వర్కింగే
బాల్యంనుంచి రెండో బాల్యందాక
ఆడపిల్లకి పని అలవాటుచెయ్యాలనే
అలవాటుగా చేసే పని అలవాటు
చిన్నప్పటి నుంచే చిట్టి చిట్టి
చేతులతో చిట్టి పనులు
తల్లిగా మారితే
మరింత పని భారం
నిద్ర లేని రాత్రులెన్నో
తెల్లవారగానే చక చకా పనులు
ఆఫీసుకి ఉరుకులు పరుగులు
అప్రమత్తంగా ఉద్యోగ నిర్వహణ
ఆఫీస్ బాధ్యత
ఇంటి బాధ్యతలతో
ఒంటిని కూడా
లెక్క చేయకుండా చాకిరీ
ఆఫీస్ చాకిరీకి
వున్నాయి జీతబత్తాలు
ఇంటి చాకిరీ కి లేవు
కొంత మందికి కనీస
గుర్తింపు కూడా ఉండదు
అయినా పోరు ఆరాటం
తప్పదు పోరాటం
ఆరాట పోరాటాల్లో
నలిగి పోయేది తనే
నష్టపోయేది తనే.
-మోటూరి శాంతకుమారి

యంత్రం

నేటి సమాజం లో
స్త్రీ ఒక యంత్రం
అనునిత్యం
ఉదయించిన సూర్యునితో ప్రారంభం
వీధులన్నీ శుభ్రం
జి హెచ్ ఎంసి మహిళామణుల
ప్రత్యేకత
మన మదిలో మెదిలే
కదలికలకు
నిర్వచనాలు ఆశా వర్కర్లు
బడిలో టీచర్లు
బదిలీల కోసం తిప్పలు
సగటు మనిషి జీవితాలలో
స్త్రీ పడే అవస్థలు.
ఆకతాయి అల్లర్ల మధ్య
సతమతమవుతున్న లేడీ కండక్టర్లు.
పగలే రేయి పడే
అగచాట్లు.
నిత్యం సతమతం ఏదో పనిలో
పనుల్లో నిమగ్నమైన
నారీ శిరోమణులు
విద్య వైద్య రంగాల్లో
కీర్తి ప్రతిష్టలకు
చిరు నేస్తాలు
ఇల్లు చూసి ఇల్లాలి గొప్పతనం.
పరిశ్రమలో స్త్రీ ఒక యంత్రం
ఇటు ఇంటి పని
అటు బయట పని చేస్తూ
మహిళా శక్తి
నిత్యం సమస్యలతో సతమతం
ఉద్యోగమే ఒక ఆయుధం.
- రజనీ కులకర్ణి

సవ్యసాచి

బద్దకిస్తే బతుకుదెరువు లేక
ఉద్దరబొద్దులు లేని జీవితం
ఓపికున్నా లేకున్నా ఉరకాల్సిందే
ఆటోలోనో బస్సులోనో చేరాల్సిందే.
పొయ్యిలో పిల్లి కదలాలన్నా
కడుపులో చల్ల పడాలన్నా
ఇంటిల్లిపాది త్రేన్పాలన్నా
అమ్మ చేయి ఆడాల్సిందే.
భర్త అత్తమామల పిల్లలను
చూసుకుని బరబరా పరుగెత్తి
బస్సెక్కి గమ్యం చేరాల్సిందే
బతుకు పోరాటానికి తెర తీయాల్సిందే..
గృహిణులంతా ఉదయాత్పూర్వమే
లేచినా లేవకపోయినా
వర్కింగ్ ఉమెన్ మాత్రం సవ్యసాచి
ఆ పైన పరుగులెత్తడమే నిత్యకృత్యం ...

బాబోయ్... ఆదివారం

ఇంకో రెండు రోజులు...
ఈ ఒక్క రోజే...
అంటూ వారమంతా ఆత్రంగా
ఎదురుచూసిన ఆదివారం
వచ్చేసింది!.
కాస్త ఆలస్యంగా నిద్రలేచి
ఎక్కడివక్కడే వదిలేసి పరుగెత్తిన
వారం రోజుల వస్తువులన్నీ
ఎక్కడివక్కడ సర్దేసి,
ఇల్లు శుభ్రం చేసి,
రాత్రి నానబోసుకున్న పప్పు రుబ్బి,
స్పెషల్ ఉప్మాపెసరట్టు
విత్ అల్లం చట్నీతో పెద్దలకు,
పాస్తాతో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ ను
బ్రేక్ తీసుకోకుండా కానిచ్చేసి.
"ఏమోయ్...
ఇంకో కప్పు కాఫీ
వేడి వేడిగా"అంటూ
ఓ చేత్తో టి.వి. రిమోట్ తో పాటు
సన్నాయి నొక్కులు నొక్కుతున్న
శ్రీవారిని సముదాయించేలోపు...
"ఇవాళ ఆదివారం కదా...ఇద్దరూ
ఇంట్లో ఉంటారని వచ్చామం"టూ
చెప్పా పెట్టకుండా వచ్చిన అనుకోని
అతిథుల్ని ఆదరించి,
సమయం ఎంతయిందో చూసి
అమ్మో అనుకుని,
స్పెషల్ ఐటమ్స్ కోసం వంటింట్లో
డిగ్రీలో ప్రాక్టికల్స్ చేసిన అనుభవంతో
మూడు గంటలు నిలబడి
అన్నీ తయారుచేసి తినేసరికి
అదివారంలో ముప్పావు
సమయం మాయం!.
ఆ మిగిలిన పావు వంతులో
టి.వి.లో ఏదో మంచి సినిమా
వస్తుందని కాసేపు కూచుంటే
"అమ్మా...నా ప్రాజెక్ట్" అంటూ
పిల్లలు తయారు!.
ఆ పని కానిచ్చి,
మార్కెట్లో కూరలు కొని,
మళ్లీ రాత్రి వంటకు ఏర్పాట్లు,
రాబోయే వారానికి
ప్రణాళికలు రచించుకునేసరికి...
అలసటతో కళ్ళు మూతలు పడుతుండగా
శ్రీవారు మళ్లీ సన్నాయి సవరిస్తుండగా...
ఆదివారం పిల్లలకు ఆటవిడుపు
మగవారికి విరామపు విడిది
ఉద్యోగినులకు మాత్రం
డబుల్ వర్కింగ్ డే.
బాబోయ్...ఆదివారం
మిగతా రోజులే నయం
పనిలో కాసేపైనా ఆటవిడుపుంటుంది...
అనుకుంటూ నిద్రలోకి జారుకున్నా!.
-చంద్రకళ దీకొండ

తడిసిన తలగడ

బిడ్డకు తొలుసూరి కానుపై
ఐదే రోజులైంది
తల్లిగారింట్లనే
కానుపు చెయ్యాలెనాయె
కానుపైతే చేసినగని
కనిపెట్టుకొనీ ఉండుడు కాకపాయె
మబ్బుల్నే చీపురందుకొని
రోడ్లు ఊడ్వకుంటె
నౌకరుండదాయె
ఇంటిదగ్గర పాప ఎంతేడుస్తుందో
పాలు తాగించారో లేదో
రెండు రోజుల్నుండి
పాపెందుకో సుస్తీగా ఉంది
పుట్టి అర్నెల్లు కాకముందే
వదిలేసి రావడం
గుండె తరుక్కుపోతుంది
బిడ్డే కావాలనుకుంటే
వీడు ఉద్యోగం వదలాలి
బిడ్డే కావాలనుకుంటే
రోడ్డున పడాలి
అమ్మ ప్రేమ లేక తను ఏడవాలో
తృప్తిగా
గుండెల్లో దాచుకోలేక నేనేడ్వాలో.
ఈరోజెందుకో శరీరం బాగులేదు
ఉదయం లేవడమే వీలవలేదు
సెలవు పెడదామంటే
ఈరోజే ఇన్స్పెక్షనంట
ఆదరాబాదరాగా లేచి
ఇంటిపని
వంటపని చేసి
బాక్సులన్నీ సర్దేసేసరికే
ఉన్నశక్తి సన్నగిల్లింది.
ఇంట్లో ఉండి
తిట్లూ దెబ్బలు తినే కంటే
ఉద్యోగమే సుఖమనుకున్నా
కొన్ని గంటలైనా శాంతంగా ఉ
ండొచ్చని.
అందరితో పనిచేయడంలో
కష్టం మరవొచ్చని
కలుపుగోలుగా ఉంటే
నంజుకు తినేట్టు చూసే
రాబందులెన్నో.
తోటలో నీళ్ళు పెట్టాలె
కాలువలు సవరియ్యాలే
కాసిన కూరగాయలన్నీ తెంపుకోవాలే
ఇంటి చుట్టూ ఊడ్సిసల్లుకోవాలే
వంట చేసి సద్దితో అంగడిపోవాలే
చీకటి పడ్డంక
ఇల్లు చేరి వంటపని చూడాలే.
వర్క్ ఫ్రం హోం
ఇంటిపనితో సహా
కాదంటే
యాభై కిలోమీటర్ల ప్రయాణం
ఈరెండు చోట్ల ఎక్కడున్నామో
మా చుట్టూ ఏముందో
కళ్ళుండీ చూడలేం
కనిపించేదొక్కటే కంప్యూటర్ స్క్రీను
మెదడంతా నీరై
కళ్ళన్నీ బరువై
గుండెల్లో దడమొదలై
ప్రాణమున్నా
యంత్రం ముందు
మరో యంత్రంలా మారి
స్వల్ప కాలంలోనే
దీర్ఘ రోగాలను తెచ్చుకుంటున్న
కేరాఫ్ అడ్రసులం.
-గుర్రాల వేంకటేశ్వర్లు

బహుపాత్రాభినయం

బహు పాత్రాభినయంలో
ఆధునిక మహిళ
ఒక చేత గృహస్థాశ్రమ బాధ్యతలు
మరొక చేత ఉద్యోగ బాధ్యతలు
సవ్యసాచిలా
ఇంటా బయట అన్నిటా
ఆమే కేంద్రబిందువై
సమయసారిణి అత్యంత క్లిష్టంగా
ఇంటికి యజమాని ఆమే
మాతృస్వామ్య కుటుంబపెద్దగా ఆమె
అంతరిక్షం దాకా అన్నింటా ఆమె
వ్యాపారాల్లో ఆమె అర్ధనారీశ్వరం
పారిశ్రామికవేత్తలుగా రాణింపు
గృహ బాధ్యతలతో
ఆత్మీయత అనురాగాలు
ప్రేమ సంబంధాల అల్లిక ఆమె
ఉమ్మడి కుటుంబాలను
కలిపే తంతువు
విశ్వవ్యాప్తం నేటి మహిళల పాత్ర.
- లక్ష్మారెడ్డి పసుల

సంసార సాగర నౌక చుక్కానియే

మూడు ముళ్ల బంధంతో
కన్నవారిని
తోడబుట్టిన వారిని వదలి
గోత్రం మార్చుకుని
కొంగు ముడితో
నీ వెంటవచ్చి
అత్తమామలకు సేవచేస్తు
నీ పిల్లల ఆలనా పాలన చూసి
నేటి సమాజంలో నీతో సమానంగా
ఉద్యోగం చేస్తూ
కష్ట సుఖాలలో తోడు నీడగా ఉంటు
అన్ని వేళలా నేనున్నానని
కంటికి రెప్పలా
నిన్ను, నీ పిల్లలను
రక్షిస్తున్న స్త్రీ మూర్తి
సంసార సాగరమనే
నౌకకి చుక్కానియే...!!.
- అయ్యలసోమయాజుల ప్రసాద్

ప్రగతికి మూలం

సూర్యోదయం మొదలు
అటు
ఇంటిపని
వంటపని
ఆఫీస్ పని
త్రిశక్తి మాత గా ఎంతో కీర్తి
ఎందరికో స్ఫూర్తి

మగువా ఓ మగువా!

మగువా ఓ మగువా
నీదే ఎదిరించే తెగువ
అందమైన మగువ
ఆపదలో ఆదుకునే చొరవ
సృష్టి కే సృష్టి నీవు
నువ్వు వున్న చోటే కోవెల
నీ ముందు ఎంత పొగిడినా వెలవెల
అనుబంధాలు అన్నీ నీతోనే
బంధాలు పదిలంగా అల్లుకును
నీ సంతోషాలే ఇల స్వర్గం
నీతోనే విశ్వ వికాసం
నీవే అనంత శక్తికి మూలం
నీవే సర్వ చైతన్య స్వరూపం
సర్వ జగత్తుకు సారం
ఓ మగువా నీకు వందనం
(మార్చ్ 8, మహిళా దినోత్సవం)

-పి.బక్కారెడ్డి
9705315250

చనుబాల రుచి....

ఆమె తన తల్లిని చూడలేదు..
చనుబాలు తాగలేదు....
గోరు ముద్దలు తినలేదు...
చిటికెన వేలు పట్టుకుని నడవలేదు....
కొంగు చాటున పడుకోలేదు..
కలలో కూడా అమ్మ రూపం తెలియని ఆమె..
అన్నల చేతుల్లో పెరిగితే..
పన్నెండు నిండగానే పెళ్లి చేశారు...
ఆమె కడుపులో ఇంకో ఆడది పుట్టింది...
మాతృ ప్రేమకీ నోచుకోని ఆమె తన బిడ్డకి ఎంతో
ప్రేమను పంచి పెట్టింది...
కడుపు నిండా పాలిచ్చి
గారాబంగా పెంచి పెద్ద చేసింది..
బుద్ధి తెలిశాక
ఆ బిడ్డకు తెలిసింది
తన తల్లికి తల్లి లేదని అసలు చూడనే లేదని..!!
ఆ రోజే అనుకుంది అమ్మ కోసం
ఎంతటి లోతు సముద్రమైన ఈదాలని...
తన వల్ల అమ్మ కన్నీళ్లు కార్చద్దని...
తలదించుకోవద్దని....
కానీ కొందరి మధానికి
తల్లి కూతుర్లు బలైయ్యారు...
అయినా సరే ఆ బిడ్డ తల్లి కోసం
తన జీవితాన్ని చెత్త కుప్పలో పడేసి..
ఆ బిడ్డ ఆ తల్లికి అమ్మలా మారింది...
ఇప్పుడు తల్లి ప్రేమ ఎలా ఉంటుందో
ఒక తల్లికి బిడ్డ రుచి చూపిస్తుంది..
దానికి సంపద అవసరం లేదు..
చదువు అంత కంటే అవసరం లేదు...
కావల్సింది కడుపు తీపి..
కొంచం మానవత్వం....

-తుమ్మల కల్పన రెడ్డి
9640462142

సమరమా నువ్వే నా చిరునామా

జన్మకొస్తూనే
సవాళ్లను సమరాలను
నాతో మోసుకొచ్చుకున్న యుద్ధనౌకని నేను.
కార్యేషు మంత్రి అని కణం కణంలో
వేదనాధాన్ని నింపుకొని
భూదేవి సహనం ఆకాశపు ఔదార్యం
అనే పట్టు పరదాలు కప్పుకొని
నాలో నేను ప్రశ్నింపబడి
నిత్యం అస్తిత్వం లేని జీవన యజ్ఞానికి
కన్నీటి క్రతువునై నివురు గప్పిన నిప్పులా
సంచరించే సాత్వికమైన
సంగ్రామాన్ని నేను.
జన్మనిస్తూనే
కన్నబిడ్డలకు
కాలం కత్తుల వంతెన పై కవాతు చేయడం
గుట్టుగా నేర్పించే రాటు తేలిన రణాన్ని నేను.
రెక్కలు ముక్కలుగా ఎన్నిసార్లు కత్తిరించిన
ఫినిక్స్ లా మరల మరల జీవిస్తూ.
మాటలతూటాలతో మొదలంటూ కూల్చేసిన
మొండిగా తిరిగి చిగురిస్తూ
పట్టుదలవదలని పరిసమాప్తమెలేని
పోరు భూమిన నేను.
అలసట ఎరుగని
యుద్ధానికి ,సమరానికి ,సంగ్రామానికి
అసలైన పర్యాయపదం నేను
పోరుకు, రణానికి
సిసలైన చిరునామా నేను
మరి ఆడజన్మను నేను

-కళ తాటికొండ
9989891558

జేబుకు పెన్ను ఉంటేనే ధైర్యం

జేబుకు పెన్ను ఉంటేనే
నిండైన గుండె ధైర్యం...
మెండైన మానసిక దృఢత్వం...
నాకు నేనుగా హుందాగా ఉంటా!!
నా అస్తిత్వం నా జేబులో ఉన్నట్లు..
నా వ్యక్తిత్వం నా పెన్నులో ఉన్నట్లు..
అప్పుడే నాకు సమగ్రత కలిగిన గౌరవం...
అదో మనసుకు మనశాంతి!!...
నేస్తమై నిత్యం పలకరిస్తూ ఉంటుంది!!.

ఎన్ని ఒడిదుడుకులు...
ఎదురైనా ఓపిక వస్తుంది!!...
బానిసత్వం బద్దలవుతుంది...
ఓ మహా అద్భుత సామర్థ్యం
సమకూరుతుంది!!...
నిరంతరం ఓ చైతన్యం చేరువవుతుంది..
ఎన్నెన్నో జీవిత అనుభవాల జాడ
సరిహద్దులను చెరిపేసి
సంశయాలను తుడిపేసి
ఓ ఉద్యమ సారథ్యంలో నడిపిస్తుంది!!.

ఎన్నెన్నో నేపథ్యాలకు సూత్రధారి...
నిరంతరం ఓ అన్వేషణలోనే నడిపిస్తుంది
ప్రతిభకు ప్రాతినిధ్యం వహిస్తుంది..
ఉద్యమ నినాదమై ఊరేగుతుంది..
అన్నీ విలువలతో తప్పిపోయిన
మనిషిని వెతికి తెస్తుంది...
అసంతృప్తిని అంతం చేస్తుంది!!.

జనం మాటల్ని తూటాలుగా రాస్తుంది..
ప్రజలకు ఉద్యమ ఊపిరై నిలుస్తుంది..
జీవితంలో వ్యక్తిత్వంలో నిజాయతీ పెన్నుదే!!..
స్వార్థం కట్టిన మేడలను కూల్చుతుంది..
దోపిడి దొంగలపై దండయాత్ర చేస్తుంది..
వర్గపోరాటాలను ధ్వంసం చేస్తుంది..
పెట్టుబడి పెత్తందార్లపై ఉప్పెనై లేస్తుంది!!

ప్రశ్నించే ధైర్యం పెన్ను నుంచే వస్తుంది..
జేబుకు స్తబ్దతతో నిశబ్దంగా ఉంటుంది..
అన్నిటిని చూస్తూ పరిశీలిస్తోంది..
ఎదిరించే తత్వం ఏడిపించే తత్వం పెన్నుకే!!...
పెన్ను చిన్నదే..చేసే పని చాలా పెద్దది...
అన్నిటిని మామూలుగా చూడొద్దు..
జేబుకున్న పెన్నును చూడండి అదో గన్ను
ఒక గీత తోటే ఎన్నెన్నో జీవన
దారులు మూసుకు పోతాయి...
ఎందరివో తలరాతలు మారిపోతాయి..
తలవంచని సైనికుడిలా తలపడుతుంది..
పెన్ను సమస్త చైతన్య గన్ను
సమస్త సమస్యలను కనిపెట్టే కన్ను...
అన్ని సమస్యలకు
పరిష్కారం చూపేది పెన్నే!!

-అంబటి నారాయణ
9849326801

ఆంక్షలు
కాంక్షలు
స్త్రీ ప్రగతిని ప్రతీసారి అడ్డుకునే శిక్షలు
-డాక్టర్ వరలక్ష్మి హరవే
బెంగళూరు

మగువ!
తెగువ!!
అర్థం చేసుకుంటే ఆమె అందరికంటే ఎగువ!!!
-మన్నవ సుధాకర్
విజయవాడ.

ఆరామం,
విరామం,
జీవునికి మోక్షమిచ్చే దేవుని సన్నిధానం ద్రాక్షారామం!
-పంతుల లలిత-నీలాంజన
విశాఖపట్నం

రూపమై
అపురూపమై
మహిలో మహిళ వెలుగులు పంచాలి మణిదీపమై
-జీ యన్ వీ సత్యనారాయణ
హైదరాబాద్

హాలాహలం
గంగాజలం
మహాశివరాత్రి వేళ క్షేత్రాలలో భక్తుల కోలాహలం
-యదవల్లి విజయలక్ష్మి
రాజమండ్రి

కోపాలు
తాపాలు
దాంపత్య జీవితంలో విరహాల వేధించే మురిపాలు!
-గోపరాజు వెంకట సూర్యనారాయణ
హైదరాబాదు.

ఇంతి
చామంతి
అల్లుకున్న అనుబంధంతో ఆనందంలో
భర్త జీవనస్రవంతి
-ఉపద్రష్ట సుబ్బలక్ష్మియ హైదరాబాద్

భక్తి
ముక్తి
ఆత్మవిచారణలో మైత్రేయి కాదంటారా
మహోన్నతమైన స్త్రీశక్తి.
-భమిడిపాటి వెంకటేశ్వర రావు
హైదరాబాద్.

ఆదిశక్తి
పరాశక్తి
అర్ధనారీశ్వరం అయి, జగతిని నడిపించే శివశక్తి.
-భాగ్యశ్రీ ముత్యం, కొవ్వూరు.

ధీశక్తి
స్త్రీశక్తి
అబలను సబలను చేసి దీవించే పరాశక్తి
-శాంతమూర్తి, హైదరాబాద్

ధర్మం
మర్మం
అహంకారాన్ని త్యజించమంటుంది శివుడు
ధరించిన పులిచర్మం
-మాధవి మేళ్లచెరువు, గుంటూరు

సోమనాథ్
భూతనాథ్
హరుని క్షేత్రాలెన్నో పేర్లెన్నో, ప్రఖ్యాతిలో
పశుపతినాథ్!
-ఎం. వి. ఉమాదేవి, బాసర్,నెల్లూరు

శరణ్యము
నైపుణ్యము
పేదసాదలను ఆదుకుంటేనే దక్కును మనిషికి
పుణ్యము!
-శ్రీమతి గన్నోజు పద్మావతి, మహబూబ్ నగర్.

మహారథి
వారధి
జీవతపోరాటంలో వీరవనితగా ముందుకుసాగే
కుటుంబ రథసారథి
-కోటమహంతివెంకటరావు (కోవెరా)
విశాఖపట్టణం

శంకర
అభయంకర
బుద్ధి ,మాట,నడతలో -తొలగించు వంకర
-అచ్యుతుని రాజ్యశ్రీ, హైదరాబాద్

ప్రాచీనము
నవీనము
ప్రపంచములోని అన్నిరంగాలలో స్త్రీలు పురుషులతో
సమానము.
-నాగరాజు.చుండూరి, లండన్

వేల్పులు
ఇలవేల్పులు
సమ్మక్కాసారక్కా వెలిసిరని తెలుసు దేవతల
స్వరూపులు
-ఆర్. రమాదేవి, అంగూల్ (ఒడిస్సా)

వలువ
చెలువ
వస్త్రధారణయే మగువకు హుందాతనం
తెచ్చే ,విలువ
-సి. హెచ్.వేణుగోపాలకృష్ణ, కాకినాడ.

సత్
చిత్
స్థిరత్వం లేని భౌతికమైన శరీరం అసత్.
-కామేశ్వరి వాడ్రేవు, హైదరాబాదు

ఓర్పు
నేర్పు
రెండూ కలిస్తేనే బ్రతుకులో వుంటుంది కూర్పు
-అరుణ దేవిరెడ్డి, బెంగళూరు

వంట
తంట
ఆస్వాదించలేని పాకం రేపేను కడుపున మంట
-శేష శైలజ (శైలి), విశాఖపట్నం

స్వగతం
వ్యక్తిగతం
మంచి భావాలకు ఎప్పుడూ చెప్పాలి స్వాగతం
-సింహాద్రి వాణి, విజయవాడ

దేహం
మోహం
ప్రలోభాన పడితివా తనివి తీరదు దాహం
-జూలూరి శైలజ, హైదరాబాద్.

ప్రమేయం
అప్రమేయం
బ్రతుకుల్లో గతుకుల్లో ఏదీ కాదు అనుమేయం
-ఉమాదేవి పోచంపల్లి గోపరాజు
రిచ్మండ్ ,టెక్సాస్ ,అమెరికా

మగువ
ఎగువ
మరువగలమా అలనాటి వీరనారి
ఝాన్సీలక్ష్మీబాయి తెగువ
-సింగీతం విజయలక్ష్మి, చెన్నై

స్థైర్యం
ధైర్యం
సమాజం హితోక్తి- ఆమెకు ఎల్లప్పుడూ శిరోధార్యం
-విహారి, హైదరాబాద్

సునందామృతం

చిత్రితాంగ జంబుక న్యాయము

చిత్రకాయం అంటే చిరుత పులి. జంబుకము అంటే నక్క.

చిత్రితాంగ జంబుకము అంటే చిరుత పులిని చూసి తనలా ఉండాలని నక్క వాత పెట్టుకున్నట్లు అనే అర్థంతో ఈ న్యాయమును ఉదాహరణగా చెబుతుంటారు.

వ్యవహారికంలో మన పెద్దలు బాగా ఉపయోగించే సామెత ఇదే 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు'.

కొందరు వ్యక్తులు సహృదయత, సత్ప్రవర్తన,పరోపకారం లాంటి మంచి గుణాలు కలిగి సమాజంలో పేరు ప్రఖ్యాతులు పొందుతుంటారు.అలాంటి వ్యక్తులను చూసిన కొందరికి ఈర్ష్య అసూయ కలుగుతూ ఉంటాయి.

వాళ్ళకు సమాజం ఇచ్చే గౌరవ మర్యాదలు, వాళ్ళ దర్జా ,హోదా తమకు లేదే, వాళ్ళలా తాము లేమే అనుకుంటూ చాలా బాధ పడుతూ ఉంటారు.

అలా బాధతో సరిపెట్టుకుంటే ఫరవా లేదు .కానీ వాళ్ళలా ఉండటం కోసం వెంపర్లాడుతూ, వారిని అనుకరించేందుకు ప్రయత్నం చేస్తుంటారు.అది కూడా మంచి కోసం కాదు.×

అలా చేయడంలోంచి వచ్చిందే చిత్రితాంగ జంబుక న్యాయము.

దీనికి సంబంధించిన ఓ కథ మనందరికీ తెలిసిందే.అనగనగా ఓ అడవి.అందులో అనేక జంతువులతో పాటు నక్క ,చిరుత పులి కూడా ఉన్నాయి.

చిరుత పులి అంటే ఏ జంతువుకైనా భయమే కదా! దాన్ని చూడగానే జంతువులన్నీ భయపడి తలోదిక్కు పారిపోయేవి.ఇది చూసిన నక్క బాగా ఆలోచించింది. అలా పులిని చూసి పారిపోవ దానికి కారణం దాని ఒంటిమీద ఉన్న చారలేననీ మనసులో అనుకుంది.

అలా తాను కూడా 'ఒంటిమీద చారలు వేయించుకుంటే పులిలా దర్జాగా తిరొగొచ్చు.తనను చూసి జంతువులు పారిపోతుంటే ఆనందంగా చూడొచ్చు" అనుకుంది.

అనుకున్నదే తడవుగా ఇనుప వస్తువులు తయారు చేస్తున్న వ్యక్తి దగ్గరకు వెళ్ళింది. ఒంటికి వాతలు పెట్టమంది. అతడు సరేనన్నాడు.ఇనుప కడ్డీ బాగా కాల్చి ఒంటిపై వాతలు పెడుతుంటే ఆ వేడికీ, మంటకు, నొప్పికీ తాళలేక లబోదిబో మంది.

'వాతలు వద్దు మరేదైనా ఉపాయం చూడమని వేడుకుంది'.రంగులతో అలాంటి చారలను వేసుకోమని చెబుతాడు.

అలా రంగులతో పులి చారలు వేయించుకుని అడవిలో తిరుగుతూ ఉంటుంది. 'ఇదేదో కొత్త జంతువు విచిత్రంగా ఉందే' అనుకుంటూ జంతువులు ఆశ

షట్పదులు

పాడు కౌరవుల పాలనలో
ప్రతిభా పాండవులకు కష్టాలే!
నీచ రాజకీయుల పీడనలో
నిరుపేదల కన్నీ నష్టాలే!
విజ్ఞతగల విదురులు సలహాలిచ్చినా
అజ్ఞుల కవి అయిష్టాలే!

వైరాగ్య భావాలతో
వల్లించేది వేదాంతం!
పరుల కోసమే ప్రవక్తలు
ప్రవచించేది సిద్ధాంతం!
కడకు తమ యింట్లో మాత్రం
కలిగించేది రాద్ధాంతం!

'గ్యాస్ ట్రబుల్' కలిగించినా
'నైస్'గా తినిపించేది 'మిర్చీ'!
పదవి కాస్త లభించాక
పదిలంగా చూసుకొనేది 'కుర్చీ'!
వాగ్దానాలతో గెలిచిన ప్రతిపార్టీ
వంతు గడిపేది ప్రజల్ని ఏమార్చీ!

– డా॥వడ్డేపల్లి కృష్ణ
సెల్: 9246541699

ఆదిలాబాద్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజర్షిషా

ఆదిలాబాద్, మార్చి 6:ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, ప్రభ న్యూస్: ఆదిలాబాద్ నూతన జిల్లా కలెక్టర్ గా రాజన్ని షా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పార్లమెంట్ ఎన్నికల ఎఫెక్ట్ తో మెదక్ జిల్లా కలెక్టర్ గా ఐదు రోజుల క్రితమే బదిలీ కాగా ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఇక్కడే ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రగీత రచయిత అందెశ్రీకి సన్మానం
జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా ప్రకటించడం అభినందనీయం

అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించడం అభినందనీయమంటూ ఆచార్య కొలకలూరి ఇనాక్, సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ, ప్రొఫెసర్ హరగోపాల్, నగ్నముని తదితరులంతా సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. అందెశ్రీని లోకకవిగా శ్లాఘించారు. ఆ గీం స్వరూప, సాహిత్యాలను వేనేళ్లా కీర్తించారు. అందెశ్రీ పదజాలం, భావజాలం ప్రత్యేకమైందని అన్నారు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ప్రముఖ కవి నగ్నముని, ప్రతినిధి వల్లభనేని అశ్వినీకుమార్ సంయుక్త సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, లోకకవి అందెశ్రీకి నాంపల్లి, తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గత గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 'జయ జయహే' తెలంగాణ గీతానికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవాన్ని ప్రకటించలేదని, ప్రజల్లో ఆ పాటకున్న గౌరవాన్ని అధికారికంగా ధ్రువీకరించిందని వ్యాఖ్యానించారు. ఈ నేల గత వైభవం, వర్తమాన సౌందర్యంతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలకు అద్దం పడుతుందీ గీతం అంటూ విశ్లేషించారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను గర్భీకరించుకొన్న పాటగా కె. శ్రీనివాస్ అభివర్ణించారు. సామూహికంగా ఆలపించే గీతంలోనూ ఉద్వేగాలను పలికించడం గొప్ప విషయం అంటూ గేయ రచయితను ప్రశంసించారు. ఇది రాష్ట్ర గీతం కావాలి అని రాయలేదని, ప్రజలే స్వచ్ఛందంగా దాన్ని ఎంపిక చేసుకొన్నారని పేర్కొన్నారు. అందెశ్రీ ప్రతి పాట కదిలిస్తుందని సభాధ్యక్షత వహించిన పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సీపీఐ జాతీయ నాయకుడు కె. నారాయణ, ప్రొఫెసర్ హరగోపాల్, నగ్నముని, ఓలేటి పార్వతీశం తదితరులంతా అందెశ్రీ సాహిత్య కృషిని, ఆయన నిరాడంబరతను అభినందించారు. ఆకాశవాణి విశ్రాంత ఉద్యోగులు సీఎస్ రాంబాబు, ఓలేటి గోపీచంద్‌లు అందెశ్రీ పాటల్లోని ప్రకృతి తత్వం గురించి మాట్లాడారు. ఆయన రాసిన 'మాయమైపోతున్నదమ్మా మనిషన్నవాడు' పాటను వక్తలంతా గుర్తు చేసుకొన్నారు.

అందెశ్రీని సన్మానిస్తున్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్, కొలకలూరి ఇనాక్, నారాయణ, హరగోపాల్ తదితరులు.

నా ఊపిరిలో ఉడుకుపుట్టించింది ఎర్రజెండా..
– తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ

నాకు ఆధ్యాత్మిక పరంపరలోని వైదిక ధర్మాలు ఎంతిష్టమో, అంత కంటే ఇంకా ఎక్కువ ఇష్టం ఎర్రజెండా అంటే! అదే నా ఊపిరిలో ఉడుకు పుట్టించింది' అని తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె. శ్రీనివాస్‌తో కలిసి నడిచిన జ్ఞాపకాలెన్నో ఉన్నాయని గుర్తు చేసుకొన్నారు. తన పాట ఔనత్యాన్ని నిలబెట్టడానికి ఊతమిచ్చినవారు కె. శ్రీనివాస్ అని, ఆయన కళ్లముందే 'జయ జయహే తెలంగాణ' గీతం పురుడు పోసుకొని పరిపూర్ణమైనదని అందెశ్రీ అన్నారు.

ఆదర్శనారి

కథ

ఇంటి పరసరాలలో మొక్కలను నాటుతు వాటికి నీరు పెడుతున్న పదేళ్ళ పాప ఎవరో పిల్చినట్టు వినిపించి తలతిప్పి చూసింది. అపరిచితురాలు పక్కన తనలానే ఉన్న పాపతో నిలబడి ఉంది. ఎవరు మీరు అడిగింది ఆమెను ఆవిడ మస్తకం పరిశీలనాగ చూస్తు.. నా పేరు శరణ్య. ఎదురుగనున్న ఇంట్లో అద్దెకు దిగాం. మీ ఇంట్లో వారిని పరిచయం చేసుకుందామని వచ్చాను. ఇంట్లో పెద్దవాళ్ళు ఎవరూ లేరా? అడిగింది లోపలికి తొంగి చూస్తు. లేరు వెంటనే సమాధానం చెప్పింది పాప. అదేంటి ఇంత పెద్ద భవంతిలో పెద్దవాళ్ళు ఎవరూ లేకుండా ఒంటరిగ ఎలా ఉంటున్నావు అడిగింది శరణ్య. మా నాన్న స్వాతంత్ర్య సమరయోదుడు ఆయన్ని బ్రిటిషువారు తరచు అరెస్టు చేస్తు జైల్లో పెడుతుంటారు. అమ్మకి ఆరోగ్యం బావుండదు చుట్టాలు, స్నేహితులు మా అమ్మను వైద్యం కోసం ఎక్కడెక్కడికో తిప్పుతుంటారు వాళ్ళతో పాటు నేను కూడా తిరిగితే నా చదువు పాడవుతుందని ఇంట్లోనే ఉంటున్నాను. అయినా ఒంటరిగ ఉండటం నాకు బాగా అలవాటు. ఒంటరిగ ఉంటున్నందుకు నేనేమీ బాధ పడను అంది నవ్వుతు. ఇంతకి ఈ పాప ఎవరు? అడిగింద పాపవైపు చూస్తు. నా కూతురు శరణ్య చెప్పింది. అవునా అంటు పాపను పరిశీలనగ చూసింది. మాసిన బట్టలతో తైల సంస్కారంలేని జుత్తుతో కంపుకొడుతున్న శరీరంతో అపరి శుభ్రంగ, అసహ్యంగ ఉందాపాప. కొద్దిసేపు ఏవో కబుర్లు చెప్పి వెళిపోయింది శరణ్య. అది మొదలు శరణ్య రోజు వచ్చేది కొద్ది సేపు కాలక్షేపం చేసి వెళ్తుండేది. వంట పాప కూడా వండేది. ఒకరోజు వెళ్ళిన సమయంలో పాప చదువుకుంటు ఉండేది ఇంకో రోజు ఇంటి

ముందు చుట్టుపక్కల పడి ఉన్న చెత్తా చెదారం ఊడుస్తు పరిసరాలను శుభ్రం చేయటంలో నిమగ్నమై ఉండేది. మరో రోజు కొంత మంది బాల బాలికలను తన చుట్టు కూర్చోబెట్టుకుని నాయకురాలిగ వారికి ఆజ్ఞలు జారీ చేస్తు వారి మీద అజమాయిషి చేస్తుండేది. వారితో రకరకాల ఆటలు ఆడుతు హుషారుగ ఉత్సాహంగ ఉండేది. ఆ రోజు శరణ్య వస్తూనే థ్యాంక్స్ పాపా అంది సంతోషపడిపోతు. అంత పెద్దావిడ థ్యాంక్స్ చెప్పటంతో మహదానందపడిపోయింది. అయితే థ్యాంక్స్ ఎందుకు చెప్పిందో చిన్నారికి అర్థం కాలేదు. థ్యాంక్స్ ఎందుకు చెబుతున్నారు ఆంటీ అంది ఆశ్చర్యంగ. నా కూతుర్ని మార్చినందుకు అంటు పాప దగ్గరికి వచ్చి బుగ్గపై ముద్దు పెట్టుకుంది. నేను మీ పాపను మార్చటమేంటి? అడిగింది ఈసారి మరింత ఆశ్చర్యంగ. చూడు నీకే తెలుస్తుంది అంది. ఆలా అనగానే పాపవైపు చూపు సారించింది రెప్ప వాల్చకుండా. చాలా సేపు అలానే చూస్తుండిపోయింది. ఆ క్షణంలో మొదటి రోజు తాను చూసిన పాప ఇప్పుడు చూస్తున్న పాప ఒక్కరేనా అన్న అనుమానం కలిగింది. శుభ్రమైన దుస్తులు ధరించింది. బాబ్జ్‌హేర్‌ను అందంగ దువ్వుకుంది. మునుపటిలా కాక చెలాకీగా ఉత్సాహంగ కనబడుతోంది. చూసావుగ దానిలో వచ్చిన మార్పు ఇంతకు ముందు ఇది నా మాట అస్సలు వినేది కాదు. నా మాటే కాదు ఎవ్వరి మాట వినేది కాదు. ఇంటిని ఒంటిని అసహ్యంగ, అపరిశుభ్రంగ ఉంచేది. ఎక్కడ పడితే అక్కడ చెల్లా చెదారం పడేస్తుండేది. ఇదేదో రోగమనుకుని అందుకె ఇలా ఉంటోందని దాన్ని వైద్యుల వద్దకు కూడా తీసికెళ్లాను. వాళ్ళు కూడా ఏమీ చేయలేకపోయారు ఇక దాని బతుకు ఇంతే అనుకుని బాధపడుతున్న సమయంలో నువ్వు తారసపడ్డావు. దానిలో మార్పు తీసుకువచ్చావు. పెద్దవాళ్ళు చేయలేని పనిని చిన్నపిల్లవు నువ్వు చేసి చూపించావు. నీలో ఏదో గొప్పతనం ఉంది అంటు మరోసారి ఇందిర బుగ్గమీద ముద్దు పెట్టి వెళిపోయింది శరణ్య. ఆ తారువాత ఆ చిన్న పిల్ల పెరిగి పెద్దయి దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ, నెహ్రూలతో కలసి పని చేసింది. వారితో పాటు అనేక మార్లు జైలుకెళ్ళి శిక్ష అనుభవించింది. అక్కడి ఖైదీలకి చదువు చెప్పి వారిని సంస్కరించింది. వారిలో దేశభక్తిని రగిలించింది. వారికి ధైర్యాన్ని నూరిపోసి తెల్లవారిపై పోరాడే సైనికులుగ తయారు చేసింది. ఆడ ఖైదీలు తనని తోబుట్టువులా భావించేటంత ప్రేమను అందించింది. దేశ ప్రజలకు ఎంతో సేవ చేసింది. వందకోట్ల భారత ప్రజలకు ఆదర్శంగా నిలిచింది.

(ఆ చిన్న పాప మరెవరో కాదు
మాజీప్రధానమంత్రి ఇందిరాగాంధీ)

– ఎం. శ్రీనివాస్
హైదరాబాద్

మహిళ

స్త్రీ అంటే
కర్తవ్యం అనే వెన్నెముక
పడతి అంటే ధర్మమనే
చంటి బిడ్డను వీపున జేర్చిన రుద్రమ .
తరుణి అంటే సేవారంగంలో
కీర్తి గాంచిన మదర్ థెరిస్సా అంగన అంటే
అంతరిక్ష యానం చేసి స్త్రీలకు
ఆదర్శంగా నిలిచిన సునీత విలియమ్స్.
పడతి అంటే తన హయాంలో
ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన ఇందిరాగాంధీ.
అతివ అంటే బిడ్డల
అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి
సమానత్వముతో ప్రేమను పంచే మాతృమూర్తి.
ఇంతి అంటే ఏమి ఆశించకుండా
కుటుంబ భారాన్ని మోస్తూ
కర్తవ్య పాలన చేసే ధీరురాలు
ఉవిద అంటే తను
పస్తులుంటు తనబిడ్డల ఆకలి తీర్చే అన్నపూర్ణ .
పద్మాక్షి అంటే అవసరమైతే
తన కుటుంబ రక్షణకై శత్రువులను
చండాడే అపర కాళికా దేవి.
అబల అంటే చదువుసంధ్యల్లో
ఆరితేరిన సరస్వతి..
పేరు ఏదయినా పాత్రలన్నీ
ఆమె పోషించేవే..

–అనిత దావాత్
9394221927

బీఆర్ఎస్ కు షాక్..
కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు..

వరంగల్, మార్చి 6: పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. తొర్రూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతి, బిజ్జాల మాధవి, ముఖ్య నాయకు లు దొంగరి శంకర్, బెజ్జాల అనిల్, యూత్ నాయ కులు దొంగరి ఉపేంద ర్ లతోపాటు పలువురు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయ మన్నారు. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ పోటీ కాదని, కేవలం బీజేపీ పార్టీనే కాంగ్రెస్ పార్టీకి పోటీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో పాత, కొత్త కాకుండా అందరూ కలిసి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 50వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

డిజిటల్ యుగంలోనూ ఆమె ద్వితీయ శ్రేణి ప్రాణే?!

సృష్టిలో ఆమె సగం. అతివయే సంతానలక్ష్మి. నవ్వులు పంచే త్యాగమయి తానే. ఆర్థికాభివృద్ధిలో ఐశ్వర్యలక్ష్మి. గృహ కోవెలలో కొలువైన దేవత. ఓపికకు ప్రతీక మహిళ. కుటుంబ సంక్షేమ నిధి. ఇంటి గడపకు ఆమె పసుపు పారాణి. అమృతనధి. ఆవిట స్వరతార. ధరణి గుమ్మానికి మామిడి తోరణాల పచ్చని పందిరే పడతి. మగాడి గుండె సవ్వడి, మానవత్వపు సవ్వడి. ఆహార అమృతానికి నెలవు. పురుష ముక్తానికి తల్లి వేరు గృహలక్ష్మి. మహిళకి పట్టక పోయినా అందరి శ్రేయస్సు కోరే ఆదిశక్తి. పదతి పట్టుదలతోనే ప్రగతి పరుగులిడు. సహనశీల మహిళలు గృహసీమ సంతోష శిఖరులు.

అంతర్జాతీయ మహిళాదినోత్సవం–20234: మహాశక్తి స్వరూపిణి అయిన మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ప్రగతిని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా 08 మార్చి రోజున నిర్వహించుకునే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో' భాగంగా సాహస నడల ధీరవనితలను సన్మానించుకోవలసిన సరైనవేదిక, అంతర్జాతీయంగా లింగ సమానత్వ సాధన, మహిళల హక్కుల పరిరక్షణ, మహిళల ఆత్మగౌరవ సాధన, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, స్వేచ్ఛ రెక్కలు తొడగడం, ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయడం, నిర్ణయాధికారాలు అప్పగించడం, భ్రూణ హత్యలను కట్టడి చేయడం, అత్యాచార హత్యలను నివారించడం, ప్రతిభావంతులైన మహిళలను గుర్తించి ప్రోత్సహించడం, మహిళా కేంద్రంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాల్సిన వేదికగా 08 మార్చి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిలుస్తుంది. అంతర్జాతీయ మహిళా దినం–2024 నినాదంగా ' ప్రగతి పరుగుకు మహిళాభ్యున్నతికి పెట్టుబడి (ఇన్వెస్ట్ ఇన్ ఉమెన్: ఆక్సిలరేట్ ప్రోగ్రెస్)' అనబడే అంశాన్ని తీసుకున్నారు. 1975లో ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడం, తగు పరిస్కార మార్గాలను చర్చించడంతో పాటు వివిధరంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళామణులను సత్కరించుకోవడం జరుగుతోంది.

ఆమె బతుకంతా బహు వెతలే:

ప్రపంచాన్ని సవాళు చేస్తూ నవ్య ప్రగతిరథం పరుగిడుతుంది. సవాళ్ళను ఎదుర్కొని నిలబడినపుడే సకారాత్మక మార్పులకు ఆస్కారం ఉంటుంది. అమ్మ, ఆలి, సోదర, నందిన, బామ్మ లాంటి ఏ పాత్ర అయినా ప్రధానంగా కుటుంబ సంక్షేమానికి అనుక్షణం శ్రమించే నిస్వార్థ జీవి స్త్రీమూర్తి మాత్రమే. అందరికీ అమ్మ కావాలి, ఆలి అనివార్యంగా ఉండాలి, కాని కూతురు వద్దంటోంది నేటి విచిత్ర ప్రపంచం. కూతురు ఓ భారం, కోడుకు ఓ వంశాంకుర దీపం అనే అనాగరిక సమాజంలో మనం ఉన్నాం. భ్రూణ హత్యలు, లైంగిక వేధింపులు, అత్యాచార హత్యలు, గృహ హింసలు, బాల్యవివాహాలు లాంటి పలు దురాచారాలను ఎదుర్కొంటున్న మహిళలు మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ప్రాంతం, దేశం, మతం, కులం, వర్గం, వర్ణం, జాతి, సంప్రదాయం, ఆర్థిక స్థితి, సంస్కృతులను బట్టి మహిళా వివక్ష తీవ్రత మారుతూ వస్తున్నది. విద్య లేక పోయినా సంస్కారిగా అబల చిన్నచూపును భరిస్తూ లింగ వివక్ష వలలో చిక్కుకుపోయిన శ్రమజీవి ఆమె. లింగ వివక్ష రాజ్యమేలినంత కాలం మహిళా సమాజం సమస్యల సడుమ నలుగుట ఖాయంగా తోస్తున్నది. మహిళలు ప్రవేశించని రంగం లేదు, స్పృశించని అంశం లేదు. అంతరిక్షంలో విహరించడం, సాగర సరిహద్దుల్లో గస్తీలు తిరగడం, అంతరిక్ష రహస్యాల శోధనలు చేయడం, యుద్ధ క్షేత్రంలో ధీర వనిత, యుద్ధ విమానాలకు దిశ నిర్దేశనం చేయడం, అంతర్జాలాన్ని అన్వేషించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడం ఎరిగిన తెలివిగల మేధావి మహిళ. కొడుకుతో సమానంగా కూతురిని పెంచడం, ఇరువురికీ ఉన్నత విద్యను అందించాల్సిన కనీస బాధ్యత తల్లితండ్రులు మీద ఉంది.

లింగ అసమానతల వలయంలో మహిళ విలవిల:

భారతదేశంలో అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, పోషకాహారలోపం, అసమానతలు లాంటి తీవ్ర సమస్యల నేపథ్యంలో మహిళలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇంట్లో మహిళలకు స్వేచ్ఛ, స్వతంత్రం ఉండదు. తల్లితండ్రులు నవజాత శిశు స్థాయి నుంచే అమ్మాయిల పెంపకంలో వివక్షను చూపుతూ, విద్యకు, స్వేచ్ఛకు దూరం చేయడం నమ్మలేని నిజం. బాల్యవివాహాల వలలో చిక్కి చిరు ప్రాయంలోనే అమ్మాయిల తల్లులు కావడం, అనారోగ్యాల పాలు కావడం సర్వసాధారణం అయ్యింది. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు తరుచుగా జరుగుతున్నాయి. ప్రేమ పేరుతో యాసిడ్ దాడులు, గృహ హింస, ఆర్థిక అసమానత, వరకట్న వేదింపులు/చావులు, గర్భంలో ఆడ పిల్ల ఉందని అని తెలిసి అబార్షన్‌లు (భ్రూణ హత్యలు), బలవంతపు వ్యభిచార వృత్తి లాంటి పలు సమస్యలను భారతీయ మహిళా సమాజం ఎదుర్కొంటున్నది. సమాజంలో సగమైన మహిళలు పార్లమెంట్‌లో 14.5 శాతం మాత్రమే ఉన్నారు. ప్రపంచదేశాల లింగ సమానత్వ సూచిక–2022 జాబితాలో ఉన్న 146 దేశాల్లో ఇండియా 135వ స్థానంలో ఉన్నది. మహిళల్లో సెకండరీ విద్య పూర్తి చేసిన మహిళలు 39 శాతం (పురుషులు 63.5 శాతం) ఉన్నారు. శ్రామిక లోకంలో 27.2 శాతం మహిళలు (78.8 శాతం పురుషులు) నమోదు అయినారు.

భారత సమాజంలో అష్టలక్ష్ములను దేవతలుగా కొలిచిన సనాతన సంస్కృతి మనది. చదువుల తల్లి సరస్వతి, సంపద ప్రదాత లక్ష్మి, ధైర్యానికి ప్రతీక దుర్గలను మహాశక్తి రూపాలుగా పూజించడం మన నరనరాల్లో జీర్ణించుకు పోవాలి. మహిళా మహాశక్తులను కొలుచుకోవడమే ఒక వైపు, స్త్రీలను అశ్లీల వస్తువుగా చూసే మృగాళ్ళు మరో వైపు సమాజంలో తిష్ట వేసి ఉన్నారు. మహిళలో దేవతను దర్శించి, లింగ సమానత్వాన్ని స్వచ్ఛంధంగా సాధించే ప్రయత్నంలో మనందరం భాగస్వాములు అవుదాం, ఆమెకు అమితానందాలను అందిద్దాం.

(08 మార్చి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా)

–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక
'బుధవారం బాద్షా'

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

(ప్రథమ)

అన్వేషణ దారిలో...

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

కొత్త దారుల్లో సాగుతూ...
ఆశలతీరాన్ని వెతుకుతూనే ఉన్నా....
నిన్నటి అనుభవాలసారాన్నంత
హృదయపు సంచిలో నింపుకుని....!.
సుతిమెత్తని మనసుకు
తగిలిన సూటిపోటి మాటల
గాయాలను తట్టుకుని...
మంచుపూల జల్లంటి మాటలకై
నిరీక్షిస్తూనే ఉన్నా....
నన్ను నేనే చెక్కుకుంటున్న శిల్పినై....
ఆత్మనిగ్రహాన్నే ఉలిగా మలచుకొని...!.
స్వార్థదుర్గంధపు వీధులన్ని దాటుతూ....
పరోపకార పరిమళాలు
విరబూసే వనాలను
అన్వేషిస్తూనే ఉన్నా.....!
భావితరాలకు
మానవత్వపుబాట
చూపాలనే సంకల్పంతో...
యావత్ జాతిని
జాగృతపరచాలనే చైతన్యంతో...!
నడిచేదారి నైతికత
కానరాని ఎడారైనా...
విలువల జలాన్ని
ఉద్భవింపజేసే యాగమేచేస్తున్నా...
ప్రతిఎదను ప్రేరేపింపజేసే
మార్గాలనే అన్వేషిస్తూ....

–స్వప్నకృష్ణ, కరీంనగర్

అన్వేషణ దారిలో ...

ఉరుము ఉరిమితే
వాన కురిస్తే ఓ వింత
మొక్క మొలిస్తే కాయ కాస్తే ఆశ్చర్యం!.
వింతల అంతేమిటో
ఆశ్చర్యానికి మూలమేమిటో
తెలుసుకోవాలనే ఆసక్తి
అంతరాంతరాళను కుదిపేస్తుంటే
అడుగు బయలు దేరింది
అన్వేషణ దారిలో...
మూఢంగా నమ్మినవి పటాపంచలై
శాస్త్రీయత వెలుగులు ప్రసరిస్తుంటే
నరనరాల్లో నూతన ఉత్తేజం!.
నవ్య దారులు వెతికేందుకు
పాదాల పరుగులు!
అజ్ఞానం తొలిగే వేళ
కోటి సూర్యుల ప్రభ
గడ్డపారై చీకటిని తవ్విపోస్తూ...
ఎటు చూసినా
కొత్త పుంతలు తొక్కిన శాస్త్రీయత
ఎందులో కాలిడినా
అక్కడ
ఆనందాలు హరివిల్లులై మొలుస్తాయి..
నిత్య నూతన జీవితపు అన్వేషణలో
దారులన్నీ
మానవ మేధస్సుకు
అబ్బుర పడి ల
స్వాగతం పలుకుతుంటాయి

–పురిమళ్ల సునంద, ఖమ్మం

దేవులపల్లి రమేశ్‌కు గుజ్జం జాషువా పురస్కారం

హైదరాబాద్ రవీంద్ర భారతిలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సంయుక్తంగా పద్మభూషణ్ గుజ్జం జాషువా స్మారక కళా పరిషత్,36 వార్షికోత్సవం సందర్భంగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన గురుకుల తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్‌ను ముఖ్యఅతిథి పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, డా॥బిక్కి కృష్ణ డా.పి.యోహాను, కుసుమ ధర్మన్న కళా పీఠం.అధ్యక్షురాలు డా,రాధా కుసుమ, డా॥జలీవిద్యాసాగర్ చేతులు మీదుగా సాహిత్య సేవ చేస్తున్నందుకు గాను రమేశ్ గుర్తించి ఘనంగా సన్మానం చేసి అభినందించారు. రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ. తెలుగు భాషా గొప్పతనాన్ని నేటి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన తెలుగు భాష కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సేవను గుర్తించి సాహిత్యం పురస్కారం ఇచ్చినందుకు గుర్రం జాషువా కళాపరిషత్, చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'భాషావిభూషణ' డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ
'మట్టిబండి' తృతీయ ముద్రణ

ఆవిష్కరణోత్సవం

వేదిక	:	పద్మావతి కళావేదిక, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బృందావన్ గార్డెన్స్, గుంటూరు
సమయం	:	ది.10-03-2024, ఆదివారం ఉదయం 10 గం.లకు
సభాధ్యక్షులు	:	డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు ప్రముఖ నాటక రచయిత, దర్శకుడు, విమర్శకుడు
జ్యోతి ప్రజ్వలన	:	శ్రీ చిటిపోతు మస్తానయ్య ఆలయ కమిటి అధ్యక్షులు
గ్రంథావిష్కరణ	:	శ్రీ గుళ్ళపల్లి సుబ్బారావు
ముఖ్య అతిథి	:	డాక్టర్ నాళేశ్వరం శంకరం కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యులు
ఆత్మీయ అతిథి	:	శ్రీ వల్లూరి శివప్రసాద్ కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యులు
పుస్తక సమీక్ష	:	శ్రీమతి పింగళి భాగ్యలక్ష్మి
సభా నిర్వహణ	:	డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు

అందరూ ఆహ్వానితులే
ఆత్మీయంతోడ
డాక్టర్ జేక్కంపూడి సీతారామారావు
అధ్యక్షులు, ఎన్.జి. రంగ కౌండేషన్ - గుంటూరు

దుర్జనులతో స్నేహం

నరసింహపురంలో శరభయ్య ఉండేవాడు.అతనికి విశాలమైన స్థలం ఉండేది. అందులో అనేక చెట్లు ఉన్నాయి. అక్కడ ఒక కన్నంలోని ఎలుక బయటకు వచ్చి ఒక చిట్టి ఉడుతతో స్నేహం చేసింది. ఆ ఉడుత తాను తెచ్చుకున్న ఆహారాన్ని ఎలుకకు ఇచ్చేది. ఎలుక కూడా తన ఆహారాన్ని ఉడుతకు పంచిపెట్టేది.

ఇంతలో అక్కడకు ఒక కాకి వచ్చింది. అది వాటితో స్నేహం చేస్తానంది. అందుకు ఎలుక ఒప్పుకోలేదు. కానీ ఉడుత మాత్రం ఒప్పుకుంది. చివరికి ఉడుత బలవంతం మీద ఎలుక కూడా అందుకు అంగీకరించింది. కొన్ని రోజులు ఇలా అవి అన్యోన్యంగా గడిపాయి.

ఒకరోజు కాకి ఒక పిల్లిని తీసుకొని వచ్చింది. దానిని చూసి ఉడుత ఆ ఎలుకతో దానిని కన్నం వదిలి రావద్దని చెప్పింది. ఎలుక అనేక రోజులుగా కన్నంలోనే ఉండిపోయింది. దానికి ఉడుతనే చిరుధాన్యాలను తెచ్చి ఆ కన్నంలోనికి అందించేది .

ఒకరోజు ఉడుత ఆహారం కొరకు బయటకు వెళ్ళింది. అక్కడ కాకి, పిల్లి కలిసి రహస్యంగా మాట్లాడుకుంటున్నాయి. పిల్లి కాకితో "ఓ కాకీ! ఆ ఎలుకను దాని నేస్తమైన ఉడుత ద్వారా బయటకు రప్పించు. నేను దాన్ని పట్టుకుని తింటాను. అందుకు బదులుగా నీకు దాని మాంసం ముక్కను కూడా ఇస్తాను